# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 30, ఏప్రిల్ 2025 | 16 పేజీలు


## సైబర్ నేరాల చేదనకు ప్రత్యేక సైబర్ శిక్షణ తరగతులు ఎంతో దోహాధపడుతాయి



జిల్లా ఎస్పీ బి.గీతే మహేష్

16లో..

2లో..



# డిగ్రీ పరీక్షల నిర్వహణపై.. సందిగ్ధత

### వాయిదా వేస్తూ వస్తున్న వైనం

ప్రభాతవార్త, పెద్దపల్లి బ్యూరో: విశ్వవిద్యాలయాల పరిధిలో డిగ్రీ పరీక్షల నిర్వహణపై సందిగ్ధత కొనసాగుతుంది. ఈపాటికి పరీక్షలను పూర్తి చేయాల్సిన అధికారులు, కళాశాలల యాజమాన్యాలు జాప్యం చేస్తున్నాయి. పలు కారణాలతో పరీక్షలను వాయిదా వేస్తూ వస్తున్నారు. ఇప్పటికే ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో చేరే విద్యార్థుల సంఖ్య ప్రతి సంవత్సరం తగ్గుతూ వస్తుంది. పలు కారణాలతో విద్యార్థులుచేరేందుకు ముందుకు రాకపోవడంతో డిగ్రీ కళాశాలు పలు ప్రాంతాల్లో మూతపడ్డ సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈపాటికి పూర్తి చేయాల్సిన డిగ్రీ పరీక్షలు నిర్వహించకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మిగిలింది. రాష్ట్రంలోని ఐదు యూనివర్సిటీల పరిధిలో డిగ్రీ మూడవ సంవత్సరం చివరి సెమిస్టర్ పరీక్షలు నేటికీ ప్రారంభం కాలేదు. జాప్యం జరుగుతుండడంతో వివిధ రకాల ప్రవేశ పరీక్షలు రాయడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయ ని వాపోతున్నారు. ప్రభుత్వం వివిధ కోర్సులకు సంబంధించి ప్రవేశ పరీక్షలు నిర్వహించే షెడ్యూల్ విడుదల చేసింది. .

- ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయని ప్రభుత్వం
- పరీక్షల నిర్వహణకు సహకరించని కళాశాలల యాజమాన్యాలు
- దోస్త్ నోటిఫికేషన్‌కు కలగని మోక్షం
- ఇంటర్‌లో అంతర్గత మార్కుల ప్రతిపాదనను అంగీకరించని విద్యాశాఖ
- ఇంటర్ లో పాత సిలబస్ కొనసాగింపునకు నిర్ణయం



16లో...

- పారదర్శకంగా భూభారతి చట్టం అమలు అవగాహన
- గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తాం
- కేంద్రాల్లో సజావుగా ధాన్యం కొనుగోళ్లు
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

# రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదు

చిగురుమామిడి, ప్రభాత వార్త:

భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా అమలు చేస్తామని, రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదని, గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను అలోపేతం చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో మంగళవారం రోజున నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుకు మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భూమి ఒక గౌరవంగా భావించే రైతుకు ధరణి వచ్చిన తర్వాత మనశ్శాంతి లేకుండా పోయిందని అన్నారు. ధరణి తెచ్చిన భూవివాదాల కారణంగా రైతుల ఆవేదన..



2లో..

# బిగుస్తున్న ఉచ్చు!

గోదావరిఖని ,ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో డిఎంహెచ్ఓ పై జరిగిన దాడి కేసులో నిందితులపై ఉచ్చు బిగుస్తోంది. ప్రభుత్వ అధికారినిపై జరిగిన ఈ దాడి ప్రజలను, ప్రభుత్వ శాఖలను విస్మయానికి గురిచేసింది. ప్రజల సేవార్థమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలకు అధికారులను పురమాయించింది. ఈ క్రమంలో గత ప్రభుత్వం ఉన్నప్పుడు మిన్నకుండిన ప్రభుత్వ శాఖలను పునరుజీవం చేసేందుకు ఆయా శాఖల అధికారులు నడుం బిగించగా... అధికారులపై జరిగిన దాడి ప్రభుత్వం పై దాడి మాదిరిగానే కలవరపాటుకు గురిచేసింది. ఈ క్రమంలో ప్రభుత్వ, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం..

- గోదావరిఖని మమత ఆసుపత్రి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఐక్య కార్యాచరణ సమితి, దళిత లాయర్ల ఫెడరేషన్ నాయకుల డిమాండ్
- డాక్టర్ అనిల్ కుమార్ గుర్తింపు రద్దు చేయాలని ప్రభుత్వ, ప్రజా సంఘాల విజ్ఞప్తి.!
- పెద్దపల్లి డిఎంహెచ్ఓ ఘటనపై కలెక్టర్ సీరియస్

# డిగ్రీ పరీక్షల నిర్వహణపై సందిగ్ధత

(మొదటి పేజీ తరువాయి..)

సదరు పరీక్షలకు డిగ్రీ పూర్తి చేస్తున్న విద్యార్థులు హాజరు కావలసి ఉంది. జూన్ 1న ఎడ్యుకేషన్ సెట్, 6న లా సెట్, జూన్ 8, 9న ఐసెట్ నిర్వహిస్తున్నట్లు ఉన్నత విద్యా మండలి షెడ్యూల్ ప్రకటించింది. ఆయా ప్రవేశ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించి సీట్లు పొందాలంటే బాగా ప్రిపేర్ అవ్వాలి. ఇప్పటివరకు డిగ్రీ పరీక్షల పూర్తి కాకపోతే తమ పరిస్థితి ఏమిటని రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ తృతీయ సంవత్సరము చదువుతున్న విద్యార్థులు అంటున్నారు. ఏప్రిల్ మాసం పూర్తి అవుతున్నప్పటికీ పరీక్షల నిర్వహణలో నెలకొన్న సందిగ్ధత విద్యార్థులను అయోమయానికి గురిచేస్తుంది. ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాలలకు గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడం లేదు. పరీక్షల నిర్వహణకు జాప్యం జరగడానికి ఇదొక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లిస్తే తప్ప పరీక్షలు నిర్వహణకు సహకరించమని కళాశాలల యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. ప్రధానంగా విద్యార్థులు పరీక్షల ఫీజు కళాశాలలకు చెల్లిస్తే యాజమాన్యాలు యూనివర్సిటీలకు చెల్లిస్తాయి. ఫీజులు చెల్లించినప్పటికీ ఆయా కళాశాలలు యూనివర్సిటీలకు చెల్లించటం లేదు. ఈ కారణంతో యూనివర్సిటీ అధికారు పరీక్షలు వాయిదా వేస్తూ వస్తున్నట్లు తెలుస్తుంది. కాకతీయ, మహాత్మా గాంధీ విశ్వవిద్యా లయాల పరిధిలో ఇప్పటికి రెండుసార్లు పరీక్షల నిర్వహణ షెడ్యూల్ ప్రకటించి వాయిదా వేశారు. రాష్ట్రంలోని 5 యూనివర్సిటీల్లో ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు కోట్లలో ఉంది. కొంత మొత్తంలోనైనా చెల్లించాలని ప్రైవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యాలు కోరుతున్నాయి. సమస్యకు మాత్రం పరిష్కారం దొరకటం లేదు. పరీక్షల నిర్వహణలో జాప్యం జరుగుతుండడంతో విద్యార్థులు నష్టపోయే ప్రమాదం కనిపిస్తుంది. ఇది ఇలా ఉండగా డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ద్వారా డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలపై సందిగ్ధత ఏర్పడింది. ఇంటర్మీడియట్ ఫలితాలు ఈనెల 22న విడుదల చేశారు. వెంటనే దోస్త్ షెడ్యూల్ జారీ చేయాల్సి ఉండగా ఉన్నత విద్యా మండలి అధికారులు ఈ విషయమై నేటికీ స్పష్టత ఇవ్వలేదు. అయితే ఈసారి రెండు విడతల్లో దోస్త్ ద్వారా ప్రవేశాలు నిర్వహించి జూన్ 16 నుంచి తొలి సెమిస్టర్ తరగతులను ప్రారంభించాలని అనుకున్నారు. నేటికీ నోటిఫికేషన్ విడుదల కాకపోవడంతో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తరగతులు ప్రారంభమవు తాయా అనే సందేహం వ్యక్తం అవుతుంది. ఇది ఇలా ఉండగా ఈసారి దోస్త్ లో బకెట్ విధానాన్ని తొలగించాలని కొద్ది రోజుల క్రితం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరిగిన వైస్ చాన్సలర్స్ సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. కానీ నేటి వరకు దోస్త్ నోటిఫికేషన్ పై ఎలాంటి లిఖితపూర్వక ఉత్తర్వులు ప్రకటించకపోవడంతో నోటిఫికేషన్ పై సందిగ్ధత ఏర్పడింది. ఏం నిర్ణయం తీసుకుంటారు అనేది వేచి చూడాలి. కాగా ఇంటర్మీడియట్లో వచ్చే విద్యా సంవత్సరం నుండి అంతర్గత మార్కులు ప్రవేశపెట్టాలని ఇంటర్ బోర్డు అధికారులు చేసిన ప్రతిపాదనను విద్యాశాఖ, ప్రభుత్వము అంగీకరించలేదు. ఆర్ట్స్ గ్రూపు సబ్జెక్టులతోపాటు భాషా సబ్జెక్టుల్లో అంతర్గత మార్కులు ప్రవేశపెట్టాలని వంద మార్కుల్లో ప్రాజెక్టులు, అసైన్మెంట్ లో భాగంగా 20 ఇంటర్నల్ మార్కులు కేటాయించాలని 80 మార్కులకు రాత పరీక్ష నిర్వహించాలని ఇంటర్ బోర్డు ప్రతిపాదించింది. కానీ విద్యాశాఖ మాత్రం అంగీకారం తెలపలేదు. దీంతో వచ్చే విద్యా సంవత్సరం కూడా ఇంటర్మీడియట్లో పాత పరీక్షల విధానాన్ని కొనసాగించనున్నారు. పదవ తరగతి లోనే వచ్చే విద్యా సంవత్సరం నుంచి అంతర్గత మార్కుల విధానాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం ఇంటర్మీడియట్ లో అంతర్గత మార్కుల విధానాన్ని అమలు చేయడం కష్టమేనని ముందుగానే అధ్యాపకులు ఊహించారు. అదేవిధంగా సైన్స్ సిలబస్ ఇతర గ్రూపుల్లో మార్పులపై ప్రతిపాదనలను బోర్డు అధికారులు విద్యాశాఖ ఆమోదానికి పంపగా అంగీకరించలేదు. వచ్చే విద్యా సంవత్సరం కూడా పాత సిలబస్ అమలు చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. దీంతో వచ్చే విద్యా సంవత్సరం కూడా పాత సిలబసే అమలు కానుంది. వేసవి సెలవులు అనంతరం విద్యాసంత్రము జూన్ 1న ప్రారంభమవుతుంది. సిలబస్ మార్పుకు విద్యాశాఖ అంగీకారం తెలపకపోవడం పట్ల సిలబస్ డివిజన్ కమిటీ సభ్యులు సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# బిగుస్తున్న ఉచ్చు..!

(మొదటి పేజీ తరువాయి..)

చేస్తున్నాయి. తాజాగా పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అంతేగాక గోదావరిఖని మాదిగ లాయర్ల ఫెడరేషన్ నాయకులు ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని ప్రెస్ క్లబ్ ముఖంగా డిమాండ్ చేశారు. జిల్లా వైద్యాధికారిణి ఘటనలో జిల్లా వైద్య ఉద్యోగులు మంగళవారం టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విధి నిర్వహణలో భాగంగా గోదావరిఖనిలోని శ్రీ మమతా హాస్పిటల్ లో తనిఖీ చేయగా అనుమతి లేని ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ ను గుర్తించడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో చర్యలు తీసుకునే భాగంలో నిర్వాహకులు డాక్టర్ నాగిరెడ్డి, ప్రభుత్వ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఆర్జే స్వాతి కల్పించుకొని దాడికి తెగబడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేగాక మాజీ మేయర్ డాక్టర్ అనిల్ కుమార్ కూడా ఈ ఘటనలో పాల్గొన్నారన్నారు. అనిల్ కుమార్ పై తగిన చర్యలు తీసుకుంటూ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీరితోపాటు మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి అతని అనుచరులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైద్య అధికారిని పై అక్రమ కేసు పెట్టిన ఆనంద్ కేసును ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్లు వాణిశ్రీ, బి శ్రీరాములు, డాక్టర్ బి.కిరణ్ కుమార్, వీరగోని శ్రీనివాస్, టిఎన్ జి ఓ హెల్త్ ఫోరం అధ్యక్షులు ఉమమహేశ్వర్, టి. జి. ఓ. హెల్త్ ఫోరం అధ్యక్షులు దేవీ సింగ్, రాష్ట్ర పారా మెడికల్ ఆఫీసర్ ల ఫోరం అధ్యక్షులు ఆర్ బి ఎస్ కె డాక్టర్లు, కె రమేష్, టి రాజేష్, సాలమ్మ, దాయా మని, ఎన్ హెచ్ ఎమ్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### దళిత లాయర్ల ఫెడరేషన్ డిమాండ్

### వైద్య అధికారిని పట్ల దురుసుగా ప్రవర్తించడం హేయమైన చర్య..!

డిఎంహెచ్ఓ విధులకు ఆటంకం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి: మాదిగ లాయర్స్ ఫెడరేషన్ ఆసుపత్రి తనిఖీ చేస్తున్న దళిత అధికారిని బెదిరింపులకు గురిచేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.. ఎంఎల్ఎఫ్ అధ్యక్షులు జూపాక వెంకటి డిమాండ్ గోదావరిఖనిలోని శ్రీ మమత ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో అనుమతి లేకుండా లింగ నిర్ధారణ స్కానింగ్ మిషన్ నిర్వహిస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్న ప్రసన్నకుమారి శనివారం ఆసుపత్రి తనిఖీ వచ్చిన సందర్భంగా సిబ్బంది సహకరించకపోగా రాజకీయ నాయకులు, ఐఎంఏ వైద్యులు అధికారిని ని తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం, అనుచిత వ్యాఖ్యలు, బెదిరింపులకు పాల్పడటాన్ని మాదిగ లాయర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు జూపాక వెంకటి తీవ్రంగా ఖండించారు.

ఈ మేరకు మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో జూపాక వెంకటి మాట్లాడుతూ.. ప్రభుత్వ జిల్లా వైద్య అధికారిని తనిఖీకి వచ్చిన సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది సహకరించక దుర్భాషలాడటం రాజకీయ నాయకులు ఐఎంఏ వైద్యులు ఈ ఘటనలో జోక్యం చేసుకొని జిల్లా అధికారిని బెదిరింపులకు గురి చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తీవ్రంగా శిక్షించాలని అన్నారు. ప్రజలను కాపాడాల్సిన వైద్యులు ఒక మాఫియాల ఏర్పడి ప్రజల జీవితాలతో చెలగాటం అసలు గోదావరిఖనిలో ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ఆసుపత్రులు మెడికల్ షాపుల వివరాలు వెల్లడించాలని అనుమతి లేని వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులు జిల్లా కలెక్టర్ ను కోరారు. ప్రజలను రోగులను కాపాడాల్సిన వైద్యులు ప్రజలను రక్షిస్తూ నగర అభివృద్ధికి సహకరించాల్సిన రాజకీయ నాయకులు ఒక మాఫియాల ఏర్పడి వైద్యాన్ని వ్యాపారంగా మార్చి డబ్బులు దండుకోవడం పరిహాసంగా వ్యవహరిస్తున్నారని ప్రజాస్వామ్యానికి ఇలాంటి విధానాలు మంచివి కాదని, స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత నాయకులపై చర్యలు తీసుకోవాలని వైద్యులు వ్యాపారంగా కాకుండా ప్రజలను కాపాడేందుకు వైద్యశాలలు ఏర్పాటు చేసి నగర అభివృద్ధిలో గోదావరిఖని వైద్యులు కూడా అగ్రభాగాన నిలబడి పేద ప్రజలను కాపాడే నగరంగా ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని కోరారు.







# పని చేసే వారికి తప్పక గుర్తింపు వస్తుంది



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీలో పనిచేసే వారికి పార్టీలో తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. ప్రపంచంలో కాంగ్రెస్ పార్టీ ఒక్కటే ప్రజాస్వామ్యం, సామ్యవాదం కలగిన పార్టీ అని ఏఐసీసీ సెక్రెటరీ పెరమండ్ల విశ్వనాథ్ అన్నారు . కేంద్రంలో 4 కిలోమీటరు పాదయాత్ర లో ఏఐసిసి సెక్రెటరీ పెరమాండ్ల విశ్వనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లోని చురుకు తనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి ప్రభుత్వ విప్ గా అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు . త్వరలోనే కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పిసిసి అబ్జర్వర్లు తీసుకున్న రిపోర్టును కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కు అందజేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ లో పని చేసే వారికి తప్పక గుర్తింపు వస్తుంది. కేసీఆర్ మొన్నటి సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని విలన్ గా చిత్రీకరించారన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ విలన్ కాదు మేము భారతీయలకు సేవ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ స్వతంత్రం కోసం పోరాటం చేస్తుందన్నారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు త్యాగాలు చేశామన్నారు. కేసీఆర్ తన పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారన్నారు. ప్రపంచంలో కాంగ్రెస్ పార్టీ ఒక్కటే ప్రజాస్వామ్యం, సామ్యవాదం కలగిన పార్టీ అన్నారు. బీజేపీ, బిఆర్ఎస్ రెండు ఒకే గూటి పక్షులే అన్నారు. బీజేపీ రాష్ట్ర సంపదను ఒకరు దేశ సంపద ను మరొకరు దోచుకుంటారున్నారు. సోనియా గాంధీ వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధన్ అనే నినాదంతో ముందుకు పోతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ ఆశయాలకు తూట్లు పొడుస్తుందన్నారు. బీజేపీ పాలనలో దేశంలోని వ్యవస్థలు అన్ని ప్రమాదంలో ఉన్నాయన్నారు. వాటి అన్నిటినీ కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో బాధ్యత రహితంగా ప్రవర్తిస్తే చర్యలు ఉంటాయన్నారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీ గుర్తిస్తుందన్నారు. కేసీఆర్ కేటీఆర్, హరీష్ కవిత బిఆర్ఎస్ లో అనాడు ఆ నలుగురే నేడు కూడా ఆ నలుగురే అన్నారు .సన్నం బియ్యం పంపిణీ చేయడంతో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఎంతో సంబరం పడుతున్నారు .ప్రజా ప్రభుత్వంలో అన్నీ వర్గాల సంక్షేమ కోసం పాటు పడుతుంది అన్నారు. దేశంలోని 28 రాష్ట్రాల్లో ఎక్కడ కూడా సన్నం బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. బీజేపీ వారు సన్నం బియ్యం పంపిణీ మేము పంపిణీ చేస్తున్నాం అని చేస్తే ఫ్లెక్సీ లు కడుతున్న అన్నారుమరి మి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు పంపిణీ చేయడం లేదన్నారు. బీసీ జనాభా లెక్కలను తియాలని కుల గణన చేసిన బీసీ ల జనాభా లెక్కలను తీయడం జరిగింది .ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగింది అన్నారు .మరికొన్ని పథకాలను త్వరలోనే కాంగ్రెస్ పార్టీ అమలు చేయడం జరుగుతుంది అన్నారు. నేతన్నలకు లక్ష రూపాయల మాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల మంత్రుల చేతుల మీదుగా ఆపేరల్ పార్క్ లో పలు అభివృద్ధి పనులు ప్రారంభం చేసుకోవడం జరిగిందన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పై శృంగేరి పీఠం వెళ్లడం జరిగిందన్నారు. త్వరలోనే రాజన్న ఆలయ విస్తరణ పనుల ప్రారంభమవుతాయన్నారు. గత ప్రభుత్వం రాజన్న ఆలయ అభివృద్ధికి ఏటా 100 కొట్లు కేటాయిస్తానని మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అమాయకులపై ఉగ్రదాడి క్షమించరానిది

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

కాశ్మీర్ లోని పహాల్గామ్ ఘటన మరువలేనిదని పలువురు అభిప్రాయ పడ్డారు. ఉగ్రవాదుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని మండల కేంద్రంలో మంగళవారం క్రొవ్వొత్తు లతో నివాళులు అర్పించారు. భారత దేశములో నివసించే ప్రతి పౌరుడు భారతీయుడు అన్నారు. సనాతన ధర్మం కాపాడాల్సిన భాద్యత ప్రతి ఒక్క హిందూ పైన ఉందన్నారు. అమాయకులను బలిగొన్న ఉగ్రవాదులను చంపివేయాలని అప్పుడే మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరుతుందని సూచించారు. ఈ కార్యక్రమం లో గంగాధర క్షేత్రం వ్యవస్థాపకులు నాగరాజు శర్మ, ఆనంద్ శర్మ, నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.



# హత్య కేసులో భార్యభర్తల అరెస్ట్

## అరెస్ట్ వివరాలను వెల్లడించిన పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో ఈ నెల 28న జరిగిన పోలం కుమార్ హత్య కేసులో ఇద్దరు నిందితులను పెద్దపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలను పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ వెల్లడిరచారు. ఈ హత్య కేసులో దొంగతుర్తి గ్రామానికి చెందిన భార్యభర్తలు వేల్పుల సంతోష్, వేల్పుల శైలజలను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పోలం కుమార్ ట్రాక్టర్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడని, గత కొన్ని రోజులుగా మృతుడు శైలజలు సన్నిహితంగా ఉండడంతో శైలజ ఫోన్ ద్వారా వారిరువురు ఫోన్‌లో మాట్లాడుకుంటున్నారని గుర్తించిన సంతోష్ వారి మధ్య అక్రమ సంబంధం ఉందని భావించి అతని భార్య శైలజను మందలించగా ఆమె అతనికి భయపడి కుమార్ తన వెంట పడుతున్నాడని తెలిపిందని, అప్పటి నుండి మృత్కుడైన కుమార్‌కు దూరంగా ఉంటుందని, సంతోష్ తన భార్య జోలికి వస్తే బాగుండదని కుమార్‌ను కుడా బెదిరించాడని తెలిపారు. ఈ క్రమంలో మృతుడు తనకు శైలజకు మధ్య సంబంధం ఉందని వారి బంధువులతో చేపుతున్నాడని, అతను శైలజకు ఫోన్ చేస్తున్నాడని కోపం పెంచుకున్న నిందితులు అతడిని చంపితే గాని వారి సమస్యకు పరిష్కారం ఉండదని, లేకుంటే బంధువుల మధ్య పరువు పోతుందని భావించారని, ఈ క్రమంలో పథకం ప్రకారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ వద్దకు రప్పించారని తెలిపారు. సంతోష్ మృత్కుడైన కుమార్‌తో గొడవపడి అతడిని చంపే ఉద్దేశంతో తను తెచ్చుకొన్న కత్తితో కుమార్ మెడపై మొదటగా పొడవగా, శైలజ అతడి చేతులు పట్టుకోగా సంతోష్ కత్తితో కుమార్ మేడపై, చాతిపై, మొకంపై పొడిచాడని, అతను తప్పించుకునే క్రమంలో శైలజకు కత్తి పిడి వుడగా సంతోష్‌లకు కూడా చేతికి గాయాలయ్యాని తెలిపారు. ఆతర్వాత సంతోష్ మృత్కుడైన కుమార్‌ను క్రింద పడేసి పెన్‌తో చాతిపై, పొట్ట భాగంలో పొడిచాడని, ఆతర్వాత సంతోష్, క్రింద పడి ఉన్న కుమార్ పొట్టపై, మేడపై కాళ్ళు పెట్టి నిల్చొని ఉండగా ఆ దగ్గర్లో ఉన్నవారు ఫోన్లో వీడియో తీస్తుండగా అది గమనించి మృతుడు చనిపోయినాడని భావించిన సంతోష్ తన భార్యతో కలిసి అక్కడి నుండి పారిపోయారని తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం పెద్దపల్లి సిఐ కె.ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి దొంగతుర్తి కి వెళ్లి నిందుతులను వారి ఇంటి వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందుతుల వద్ద నుంచి నేరం చేసేందుకు ఉపయోగించిన కత్తి, రక్తం మరకలు గల బట్టలు, రెండు మ్మొబెల్ ఫోన్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య

### -కిష్టంపేటలో విషాదం

చందుర్తి ఏప్రిల్ 29 ప్రభాతవార్త:



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కొమ్ము నర్సయ్య ( 42) అనే వ్యక్తి నెల రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు, కుటుంబ పోషణ, ఆర్థిక ఇబ్బందులు అధికం కావడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు, రెక్కడు తే గాని డొక్కాడని కుటుంబ యజమాని ఆత్మహత్యకు పాల్పడడం పలువురుని కలిసివేసింది, కూలి పని చేసుకునే నర్సయ్య కుటుంబం పొట్ట గడవడం కూడా కష్టంగా మారింది, మృతుడికి భార్య పద్మ గ్రామంలో కూలీ పని చేస్తూ పిల్లలను పోషిస్తుంది, మృతుడికి కూతుళ్ల రుచిత, జయ కుమారుడు నిరంజన్ ఉన్నారు, శవాన్ని పోస్టుమార్టం కు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చందుర్తి పోలీసులు తెలిపారు, నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సింగరేణిలో 139వ మేడేను ఘనంగా జరుపుకోవాలి

### ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రపంచ కార్మిక దినోత్సవం 139వ మేడేను సింగరేణిలో ఘనంగా జరుపుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశం పిలుపునిచ్చారు. ఆర్జీ 1లో జరిగే మేడే ర్యాలీలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. మంగళవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 11వ గనిలో జరిగిన ఎఐటియుసి గేట్ మీటింగ్‌లో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం యూనియన్‌లో చేరిన మహిళా ఉద్యోగులకు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎఐటియుసి పిట్ అసిస్టెంట్ సెక్రటరీ గొడిశెల నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు సిద్దమల్ల రాజు, ఎం.చక్రపాణి, చెప్యాల భాస్కర్, ఎవిఎస్.ప్రకాశ్, పొన్నం రంజిత్ గౌడ్, గడ్డం బాలు, కీర్తి శేఖర్, అంగిడి రమేష్, కళ్యాణ్ , రియాజ్, మందల కిరణ్, కత్తుల మల్లేశ్, సాయి క్రిష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత , ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి

### - ఎస్సై దీకొండ రమేష్

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో పోత్కపల్లి గ్రామంలో వాహనాల తనిఖీ నిర్వహించినారు, ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై, ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాల పై కేసులు నమోదు చేస్తామని రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాల కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మ్యాజిక్ ఫెస్టివల్ లో బెస్ట్ లెక్చర్ అవార్డు పొందిన ఎలిగేడు ఎంఈఓ

ప్రభాత వార్త ఎలిగేడు:



ఎలిగేడు మండల విద్యాధికారి నరేంద్ర చారి ఏప్రిల్ 27న పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగిన జాతీయస్థాయి పల్నాడు మ్యాజిక్ ఫెస్టివల్‌లో బెస్ట్ లెక్చర్ కం. డిమెస్టేషన్ అవార్డు సాధించారు మ్యాజిక్ ఎలా చేయాలి అనే మెలికలు డిమా స్ట్రేషన్ అనేదానిపై నలుగురికి దినేష్ స్టేషన్ చేశారు ఫెస్టివల్ లో తెలుగు రాష్ట్రాల నుండి 350 మంది మ్యూజిషియను లు పాల్గొనగా నరేంద్ర చారి అవార్డు సాధించడం పై ఉపాధ్యాయులు అధికారులు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

## బౌద్ధ క్షేత్రానికి దారి కల్పించండి సార్లు

ప్రభాతవార్త ఎలిగేడు:



పెద్దపెల్లి జిల్లాకు కూతవేటి దూరములో ఉన్న ధూళికట్ట బౌద్ధ క్షేత్రానికి పర్యాటక కేంద్రం చేస్తానన్న హామీని మరిచిపోయిన నాయకులు కనీసం దారి కల్పించండి సార్లు అని దూళికట్ట గ్రామానికి చెందిన యువకులు ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు మంగళవారం బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బౌద్ధ క్షేత్రం ప్రభుత్వాల నిరక్ష్యాన్లికి గురవుతుందన్నారు ప్రజాప్రతినిధులు హామీలు ఇవ్వడం మర్చిపోవడంతో బౌద్ధ మతానికి వెళ్లడానికి దారి కూడా లేకపోవడం పాలకుల నిరక్ష్యాన్లికి గుర్తు అన్నారు ప్రాచీన చరిత్ర కలిగిన ధూళికట్ట బౌద్ధ క్షేత్రాన్ని పర్యటక క్షేత్రంగా తీర్చిదిద్దాలని కోరారు మే 12న బౌద్ధ పూర్ణిమ సందర్భంగా వచ్చే బౌద్ధులు అభిమానులు పర్యటకుల సౌకర్యార్థం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపెల్లి ఎంపీ వంశీకృష్ణులు ప్రత్యేక దృష్టి పెట్టి డబుల్ రోడ్డు నిర్మాణం త్రాగునీటి సౌకర్యం పూర్వవైభవం వచ్చేలా పర్యటన క్షేత్రానికి నిధులు మంజూరు చేయాలని కోరారు సందర్శించిన వారిలో ఇరుగురాల సాగర్ కల్వల నవీన్ ఇరుగురాల శ్రీకాంత్ ఇరుగురాల వంశీ సంకెనపల్లి కార్తీక్ ఇరుగురాళ్ల గణేష్ ఇరుగురాల సాయిలు ఉన్నారు

## మామిడి చెట్టుపై నుండి పడి వలస కూలి మృతి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ వలస కూలీ మృతి మృతి చెందిన ఘటన అంతర్గామా శివారులో చోటుచేసుకుంది మధ్యప్రదేశ్ రాష్ట్రం బృహంపూర్ జిల్లా నవారా గ్రామం చెందిన సీతారాం సాయక్కర్ తండ్రి పేరు రాంసింగ్, 57 సంవత్సరాలు ఆదివాసి గోండు అనే వ్యక్తి జీవనోపాధి నిమిత్తం జగిత్యాల పట్టణం వచ్చి మంగళవారం రోజున 2904 2025 ఉదయం పూట మామిడికాయలు తెంపేందుకు కూలి పనికి వెళ్లగా సుమారు మధ్యాహ్నం సమయంలో అంతర్గాం గ్రామ శివారులోని మామిడి తోటలో మామిడి చెట్టు ఎక్కి మామిడి కాయలు తెంపుతుండగా ప్రమాదవశాత్తుగా చెట్టు కొమ్మ విరిగి కింద పడడంతో వెంటనే చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యలోనే సీతారాం మరణించడం జరిగింది మృతుని బంధువు పరిమళ వైఫ్ ఆఫ్ నాందేవ్ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కరెంట్ షాక్ తో విద్యార్థి మృతి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



కేంద్రంలో ప్రైవేట్ హాస్టల్లో ఉంటూ బీటెక్ చదువుతున్న విద్యార్థి విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఘటన మండల కేంద్రం లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఆర్టీవో కార్యాలయం సమీపంలో గల శ్రీరామ బాయ్స్ హాస్టల్ లో ఉంటూ పక్కనే ఉన్న ఓ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ నాలుగవ సంవత్సరం చదువుతున్న వికాస్ రెడ్డి, భాను అనే ఇద్దరు విద్యార్థులతో హాస్టల్ ఓనర్ సంతోష్ రావు హాస్టల్ పక్కనే ఉన్న చెట్టు కొమ్మలు నరకాలని పురమాయించాడు, వికాస్ రెడ్డి చెట్టు ఎక్కి కొమ్మలు నరకే క్రమంలో తెగిపడిన చెట్టుకొమ్మ కింద ఉన్న 11కెవి విద్యుత్ వైర్లపై పడి చెట్టుకు విద్యుత్ షాక్ రావడంతో చెట్టుపై ఉన్న వికాస్ రెడ్డి మృతి చెందాడు, విద్యుత్ షాక్ వస్తుందని గమనించిన హాస్టల్ ఓనర్ సంతోష్ రావు కేకలు వేయడంతో చెట్టు కింద ఉన్న భాను అనే విద్యార్థి సంతోష్ రావును కిందికి లాగాడు, దీంతో సంతోష్ రావు ప్రాణాలతో బయటపడ్డాడు. సంఘటన స్థలానికి చేరుకున్న లిలీదీ కాలనీ పోలీసులు వివరాలు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు, మృతి చెందిన వికాస్ రెడ్డిది జగిత్యాల జిల్లా అని, అతని తండ్రి ఇటీవలే పని నిమిత్తం దుబాయ్ వెళ్ళాడని సహా విద్యార్థులు తెలిపారు. ఏది ఏమైనా విద్యార్థితో చెట్టు నరికించి ప్రాణాలు పోవడానికి కారణమైన సదరు హాస్టల్ నిర్వాహకుడి పై చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు.

## పహల్గాం ఉగ్రవాద దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ

మధిర ఏప్రిల్29 ప్రభాతవార్త:

ఇటీవల కాశ్మీర్లోని పహల్గాంలో జరిగిన యాత్రికులపై ఉగ్రవాదులు సృష్టించిన నరమేధంలో అసువులు బాసిన 27 మంది భారతీయ పర్యాటకులకు సంతాపం తెలుపుతూ సంఘటనను ఖండిస్తూ మధిర టీవీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధన్..పాదయాత్ర

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు, మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డీ ఆధ్వర్యంలో మేడిపల్లి మండలంలోని కట్లకుంట గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు. భారత రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌ను కాపాడుకుందామని, బిఆర్ అంబేద్కర్ ను అవమాన పరిచే విదంగా చేస్తున్న వ్యాఖ్యలకు నిరసిస్తున్నామన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను, మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ, దాని అనుబంధ సంస్థలు దాడులు చేస్తున్నాయని గుర్తు చేశారు. ఈ దాడులను క్షేత్రస్థాయి నుంచే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజపాలన నడుస్తుందని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, ప్యాక్స్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్, మార్కెట్ కమిటి డైరెక్టర్ బలగం రాజేష్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మేధారి లాజర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉమ్మడి రవి, జిల్లా నాయకులు ఉరుమడ్ల లక్ష్మన్, మాజీ సర్పంచ్లు బొంగోని రాజగౌడ్,



కొండ్ర గంగాధర్, ఉరుమడ్ల నర్సయ్య,గడ్డం నారాయణ రెడ్డీ, మాజీ ఎంపీటీసీ దాసరి శంకర్, మాజీ ఉప సర్పంచ్ నూతిపెల్లి శంకర్, సోషల్ మీడియా ఇంచార్జ్ దప్పు ప్రేమ్ సాగర్, సీనియర్ నాయకులు , శ్రీపతి దామోదర్, కటి పెల్లి దసారథ రెడ్డీ, నల్ల నారాయణ రెడ్డీ, కుంటా నారాయణ రెడ్డీ, మేధారి రాజన్న రాఘవ రెడ్డీ రావు, శ్రీనివాస్ రావు, ధోనిపల శంకర్,దామెర సల్మాన్, నల్ల జీవన్ రెడ్డీ, ఎడమల రాజేందర్ రెడ్డీ, నారాయణ రెడ్డీ , ముఖ్య కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదిరులు పాల్గొన్నారు..

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**భీమారం, ప్రభాతవార్త :**



ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు మంజులైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం అందజేశారు. మండలంలోని రత్నాలపల్లి గ్రామానికి చెందిన కెంచె హన్మక్క కు రూ. 30వేలు, మోత్కరావుపేట గ్రామానికి చెందిన ఏగుర్ల రాజం కు రూ. 25వేలు సీఎం సహాయనిధి చెక్కులను భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి నాయకత్వం లో స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ముఖ్యమంత్రి సహయనిధి నుండి ఆర్థిక సహాయం అందించడానికి కృషి చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అద్యక్షులు గుగిల్ల గంగారాం, మొగుళ్ళ మధు, జిల్లా నాయకులు నీరటి మల్లేశం, వేములవాడ గల్ఫ్ కన్వీనర్ ప్యాట నారాయణ, మాజీ సర్పంచ్ లు దుంపేట నర్సయ్య, జంగంపల్లి భూమయ్య, మాజీ ఎంపిటిసి ఆవ శంకర్ మరియు రెడ్డి, గంగారాం, దామోదర్, భుమయ్య, మహేష్, రాకేష్, బక్కురి నరేష్ తదితరులు పాల్గొన్నారు...

# నిరంతర సాధనే విద్యార్థుల విజయానికి తొలిమెట్టు

**కోరుట్ల, ప్రభాతవార్త :**





పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాల లో మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మూడవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు" విగమ 2025" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల సీఐ బి. సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ గా ఉంటూ ఉన్నత విద్యను చదివి సమాజంలో మార్పు తీసుకు రావాలని నిరంతర సాధన ద్వారా విజయం సాధించవచ్చున్నారు. కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చే విధంగా జీవితంలో ముందుకు సాగాలని పేర్కొన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్య క్రమంలో కళాశాల డైరెక్టర్ గాడి పెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్, ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్,అధ్యాపకులు,పాల్గొన్నారు.

# గిరిజనేతరుల అక్రమ పట్టాలు రద్దు చేయాలి


**ఆదివాసీ సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు తాటి నాగరాజు**

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త:** వెంకటాపురం మండలంలో 1/70 చట్ట విరుద్ధంగా చేసిన గిరిజనేతరుల అక్రమ పట్టాలు రద్దు చేయాలని ఏఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షులు తాటి నాగరాజు డిమాండ్ చేసారు.వెంకటాపురం (నూగూరు) మండల తహసీల్దార్ లక్ష్మి రాజయ్య కు ములుగు జిల్లా ఆదివాసీ సంక్షేమపరిషత్ జిల్లా అధ్యక్షులు తాటి నాగరాజు ఆధ్వర్యంలో వినతి పత్రం అంద చేసారు.ఈ సందర్భంగా తాటి నాగరాజు మాట్లాడారు.ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా నిలుపు ద ల చేయాలన్నారు.భూ భారతి కూడా ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు భూమిపై హక్కు పట్టాలు కల్పించకుండా ఆదివాసులకు మాత్రమే సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని మెమో రం డం ఇవ్వటం జరిగిందని తెలిపారు. సంఘం పేరుతో గిరిజనేతరులకు కొంత మంది కోవర్టు లుగా పనిచేస్తున్నారన్నారు. వారందరి అసలు రూపం ప్రజల ముందు ఉంచే రోజులు దగ్గరలో



ఉన్నాయని ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి అనేది 1/70 చట్టానికి విరుద్ధంగా చట్టాన్ని ఉల్లంఘించి గిరిజనేతరులకు ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చారన్నారు.ఆ అక్రమ పట్టాలు రద్దు చేయాలన్నారు. ఆదివాసులకు మాత్రమే భూ భారతిని అమలు చేసి సాగులో ఉన్న ఆదివాసుల అందరికీ పట్టాలి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్సులు బొగ్గుల సమ్మయ్య ,శ్యామల వెంకటేశ్వర్లు,ఉయిక గోపి ,శ్యామల వంశీ ,కనితి శేషు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## గుమ్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ధ్రువీకరణ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ధ్రువీకరణను అధికారులు చేపట్టారు. వీడియో రామకృష్ణ గారు ఇందిరామ్మా ఇండ్ల లబ్ధిదారుల వెరివికేషన్ ను పిడిఓ రామకృష్ణ చేశారు. అర్హులైన లబ్ధిదారుల కు ఇందిరామ్మా ఇండ్లు వస్తాయని సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డ వెంకటేష్ గౌడ్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, ఇందురమ్మ కమిటీ సభ్యులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగని శంకర్, కారోబార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## నాపై దాడి రాజకీయ కుట్ర

**కోరుట్ల, ప్రభాత వార్త :**



ఈనెల 16న స్థానిక మున్సిపల్ కార్యాలయంలో తనపై జరిగిన దాడి రాజకీయ కుట్ర అని మాజీ కౌన్సిలర్ ఇందూరు సత్యం ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో నన్ను చంపేందుకు వ్యూహం రచించారని, గోడికే వినోద్ అనే వ్యక్తి తనని వెనుక నుండి దాడి చేసి గాయపరచారన్నారు. మున్సిపల్ కార్యాలయంలో తనపై దాడి చేసిన ఏడుగురిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని పోలీసులు కేసు నమోదు చేశారన్నారు.

## విశ్వాస్ వాటాదారుల సర్వసభ్య సమావేశం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



పట్టణంలోని ఎస్సీ ప్రభాకర్ గ్రంథాలయంలో విశ్వాస్ వాటదారుల సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కో ఆపరేటివ్ అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ బ్యాంకు అభివృద్ధి నియమ నిబంధనలో వాటాదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వాస్ కమిటీ నాయకులు చిన్న విశ్వనాథం, రాస భూమయ్య, రాచకొండ దేవయ్య,సుతారి రాములు, గంగాధర్, సత్యనారాయణ, 120 మంది వాటా దారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**పట్టణాభివృద్ధికి సహకరించాలి**

**పట్టణంలో నీటి కొరత లేకుండా చూడాలి**

**తడి చెత్త పొడి చెత్త వేరే స్వీకరించాలి**

**పట్టణ శుభ్రతను పాటించాలి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని నెరసంజకుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ పురపాలక సంఘం కార్యాలయం లో జగిత్యాల పట్టణ అభివృద్ధి పనుల పై మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,అదనపు కలెక్టర్ బి ఎస్ లత లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో పారిశుధ్యం,తడి పొడి





చెత్త సేకరణ,ప్లాస్టిక్ నివారణ పైఆర్‌పిలు, వార్డు ఆఫీసర్ లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఉన్నారుఅర్బన్ హౌసింగ్ కాలనీ డబల్ బెడ్ రూం కాలనీలో మోలిక సదుపాయాలు కరెంట్ నీళ్ళు డ్రైనేజీ పనులు పూర్తి అయ్యాయి.. అన్నారు. లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల లో ఉండే విధంగా చొరవ తీసుకోవాలనీ అధికారులను ఆదేశించారుమదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూవేసవి కాలం దృష్ట్యా పట్టణం, వార్డు లలో మొక్కల సంరక్షణ, నీరు అందించాలి. అన్నారు పట్టణంలో నీటి కొరత లేకుండా చూడాలని తడి చెత్త ఒకటి చెత్త వేరువేరుగా స్వీకరించాలని డ్రైనేజీలాగా చెత్తాచెదారం లేకుండా చూడాలని పేర్కొన్నారు పట్టణ శుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలని పేర్కొన్నారుజగిత్యాల పట్టణం లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి,పెండింగ్ పనుల విషయం లో ఆలస్యానికి గల కారణం పై చర్చించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, డి ఇ నాగేశ్వర్ రావు,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇతరులతో పోల్చుకోవడం సరికాదు

**-చులకనగా చేసిన సమాజం ముందే తలెత్తుకొని జీవించాలి**

**-రిహాబిలిటేషన్ సైకాలజిస్ట్ డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పది ఫలితాల విడుదలతో తెలంగాణ వ్యాప్తంగా లక్షల మంది కుటుంబాల తల్లిదం డ్రులలో ఒక రకమైన ఆందోళన నెలకొని ఉంది. ప్రస్తుతం ఫలితాలు తల్లిదండ్రులు, విద్యార్థులు ప్రెస్టీజ్ గా తీసుకొని మానసిక ఆందోళనలకు గురవుతున్నారు. తల్లిదండ్రులు విద్యార్థులను పాసైన ఫెయిల్ అయిన ఏలాంటి ఒత్తిడికి గురి కాకుండా చూడాలివిద్యార్థి దశలో పరీక్షలు సాధారణమే అయినప్పటికీ జీవన ప్రయాణంలో విద్యార్థి ఒక గమ్యాన్ని ఎంచుకోవడంలో ఈ ఫలితాలు కొంత మేర దోహదం చేస్తాయని గుర్తించాలి, పరీక్ష ఫలితాల ఆధారంగా లక్ష్య నిర్దారణ చేసుకోవాలి. ప్రతి విద్యార్థి ప్రత్యేకం తనలో ఉన్న నైపుణ్యాలు తన తోటి విద్యార్థులలో



ఉండొచ్చు, ఉండక పోవచ్చు. ఎట్టి పరిస్తితులలో ఇతరులతో పోల్చుకోవడం సరికాదు. పరీక్షలో తక్కువ మార్కులు వచ్చాయనో, అనుత్తీర్ణుల య్యామనో బాధ పడొద్దు. మార్కులు ర్యాంకులే ప్రధానం కాదు. ప్రపంచంలో లక్ష్యాలేన్నో ఉన్నాయి అందులో మనమూ ఒకటి సాధిస్తాం. ఒక సమిధలా వెలుగుదాం. ప్రపంచానికి ఒక వెలుగును ప్రసాదిద్దాం. గెలుపునకు తుదిమెట్టు అంటూ ఏది ఉండదు, ఓటమి అన్నది ఎప్పుడు అపాయకారి కాదు. మనకు ఈ రెంటిని సాధించడానికి కావాల్సింది మనో ధైర్యం, ఆత్మ విశ్వాసం, పట్టుదల.

# మహిళా డిగ్రీ కాలేజ్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఉల్లాసంగా.. ఉత్సాహంగా 2కే 25జోష్ వార్షికోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కె. రామకృష్ణ మాట్లాడుతూ, మన కళాశాల స్వయం ప్రతిపత్తి హోదాను సాధించడంతో విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించగలు గుతున్నామని, మంచి ప్రణాళిక, నిరంతర శ్రమ, కృషి అంకితభావంతో విద్యార్థులు ఉన్నత స్థాయి లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. కళాశాలలో చదువు తున్న రోజులు హ్యాపీ డేస్ లాంటివని, చదువుతో పాటు సమాం తరంగా కెరీర్ సంబంధించిన వాటికి సన్నద్ధమవుతూ ఉండాలన్నారు. త్వరలో విద్యార్థుల అవసరాల మేరకు మంచి డిమాండ్ ఉన్న పి.జి. కోర్సులు మొదలు పెట్టవచ్చన్నారు. త్వరలోజరుగబోయే సెమిస్టర్ పరీక్షలలో అత్యు త్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఆఖరి సంవత్సర బి.ఏ. విద్యార్థిని ఫలక్ కార్యక్రమానికి యాంకరింగ్ చేయగా మేఘన, శ్రీయ కుమారి, మీనాక్షి , తదితరులు తమ నృత్యాలతో వచ్చిన విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా. ప్రమోద్ కుమార్, జి. చంద్రయ్య, డా. వరప్రసాద్, ఎం.ఎ. రహీమ్, శ్రీమతి సంగీత రాణి, డాక్టర్ వాసవి, కుమారి నీర్జ, మల్లికార్జున, జమున విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి న్యాయవాదుల చేయూత

**న్యాయవాధులకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబం**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

చిన్న తనంలోనే కంటిచూపు మందగించి ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న బాలికకు యువ లాయర్లు అండగా నిలిచి భరోసా కల్పించిన సంఘటన మద్దునుర్ లో జరిగింది.చిన్నతనంలో తండ్రి రవిని కూడా కోల్పోగా ఆ కుంటుంబం పరిస్థితి దయనియంగా మారింది.జగిత్యాల జిల్లాబుగ్గారం మండలం మద్దునూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గజ్జెల గంగజల (18) చిన్నతనం నుండే షుగర్ వ్యాధి ఉండడం మూలంగా కంటి చూపును కూడా కోల్పోయింది.అయితే ఆ కుటుంబాన్ని పేదరికం వెంటాడుతోంది.పెద్ద ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయిస్తే కంటి చూపు వచ్చే అవకాశం ఉందని డాక్టర్లు చెప్పినప్పటికి డబ్బులు లేక ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి. నేలకోనడం కూతురు పరిస్థితి చూసి తల్లి భాధ పడడం తప్పా చేసేదేమి లేకుండపోతోంది.దీంతో వీరు ఇంటివద్దనే ఉంటోంది. ఆపరేషన్ చెయించే ఆర్థిక స్థోమత వారికి లేకపోవడంతో ఇంటి వద్దే ఉంటున్న ఆమే పరిస్థితిని తెలుసుకున్న మద్దునుర్ కు చెందిన యువ న్యాయవాది గజ్జెల రాజు ఇట్టి విషయాన్ని జగిత్యాల బార్ అసోసియేషన్, తన తోటి అడ్వకేట్స్ దృష్టికీ తీసుకెళ్లడంతో వెంటనే వారు స్పందించి గంగ జల కు కొంత ఆర్థిక సహాయం అందించారు. ఆపదలో ఉన్న పేదవారికి ఎంతో కొంత తోచిన విధంగా సహాయం చేయడం సామాజిక భాధ్యతని న్యాయ వాదులు తెలిపారు. తమ కూతురు వైద్యం కోరకు ఆర్థిక సహాయం చేసిన న్యాయవాదులకు గంగాజలా తల్లి సుశీల కృతజ్ఞతలు తెలిపింది.



# జగిత్యాల వార్త

## ఏకరూప దుస్తుల తయారీ యూనిట్ పరిశీలన

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ ధరూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ యూనిట్ ని పరిశీలించారురాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ సి.ఇ.ఓ. ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి డి.ఆర్.డి.ఓ. ఆధ్వర్యంలో మహిళ సంఘాల సభ్యులచే ఇట్టి దుస్తులను కుట్టించడం జరుగుతుందని రూరల్ మండలం లో 3567 జతలు అర్బన్ మండలం లో 553 జతలు రెండు మండలాల్లో ఆయా గ్రామాల్లో కుట్టించనున్నారు ఇట్టి యూనిట్ ని, కుడుతున్న విధానాన్ని నిర్మల్ జిల్లా కి చెందిన ఎపియం సుభాష్ చంద్రబోస్ పరిశీలించడం జరిగింది వెంట మండల ఎపియం వి. గంగాధర్, సి. సి. విద్యాసాగర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు గంగభవాని వి.ఓ.ఏ. విజయ సభ్యురాలు సంగీత తదితరులు ఉన్నారు..

## మార్కెట్ మాజీ చైర్మన్ గుండెపోటుతో మృతి పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామం తకళ్ళపల్లి గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ దశరథ రెడ్డి మంగళవారం రోజున గుండె పోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట గ్రామస్తులు నాయకులు తదితరులు ఉన్నారు

## శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలకు మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వలా జ్యోతి లక్ష్మణ్‌కు ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం లో శ్రీ రాధా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మదన వేణుగోపాలస్వామి వారి పంచాహానిక ధ్వజారోహణ తిరుకల్యాన బ్రహ్మోత్సవ ఆహ్వానం పత్రికను తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్‌ని వారి నివాసంలో మంగళ వారం కలిసి అందజేసిన నంబి వేణు గోపాల చారి కౌశిక పాల్గొన్నారు.

# జాతర మహోత్సవానికి ముస్తాబైన ఆలయం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని అతి పురాతన ఆలయం అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం స్వామివారి కల్యాణ మహోత్సవానికి ముస్తాబయింది. మహోత్సవంలో భాగంగా బుధవారం స్వామి వారికి అభిషేకం, విష్వక్సేనారాధన, పుణ్యాహవచనము, రక్షాభంధనం, అంకురా రోపణం, స్థాపిత మండపారాధన, ధ్వజా రోహణం, గరుడ కళ్యాణం, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ అర్చకుడు వెంకటేశ్వరచార్యులు తెలిపారు. అలాగే గురువారం స్థాపిత మండపారాధన, పంచ సూక్త హోమము, భేరితాడన పూజవిధి, బలిహరణము, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు అలాగే శుక్రవారం స్థాపిత మండపారాధన, స్థాపిత హోమము స్వామి వారి ఎదురుకోలు,



“శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి కళ్యాణం అన్నదానం, మహా పుర్ణాహుతి, ఆశీర్వచనం. సాయంత్రం : రథ యాత్ర, బలిహరణం, ఉంజల్ సేవ, ఏకాంతసేవ నిర్వహించినట్లు తెలిపారు. శుక్రవారం స్వామివారి కళ్యాణం అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వ ర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు లోక రమణ రెడ్డి, ధర్మారపు సుధాకర్, బోడ రమేష్ తదితరులు తెలియజేశారు.

# జనసమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

తెలంగాణ జన సమితి పార్టీ 7 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద తెలంగాణ జన సమితి పార్టీ జెండాను గ్రామ శాఖ అధ్యక్షులు ఏశాల గంగారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలపై పోరాటంలో తెలంగాణ జన సమితి పార్టీ ముందు ఉంటుందని, నిరంతరం ప్రజా సమస్యలపై, విద్యార్థి, నిరుద్యోగ సమస్యపై పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ తెలంగాణ జన సమితి పార్టీ అని, రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న పార్టీ తెలంగాణ జన సమితి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిజేఎస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట శంకర్, మండల అధ్యక్షులు కంతి రమేష్, నాయకులు గూడ రాజారెడ్డి, కాట దశరథ్ రెడ్డి, ఒద్దే మోహన్, బద్దీ రాములు, జిల్లా



రాజేందర్, గజ్జ రమేష్, శేఖర్, గట్టు మల్లయ్య, తిరుపతి, తెలంగాణ జన సమితి యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు ప్రతి నెల 2న జీతాలు చెల్లించాలని వినతి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మున్సిపల్ కార్మికులకు ప్రతి నెల 2వ తేదీన జీతాలు చెల్లించాలని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మోహన్ కు మున్సిపల్ లేబర్ యూనియన్ తరపున మంగళవారం వినతిపత్రం అందజేశారు.అలాగే పెండింగ్ లో ఉన్న జీతంతో పాటు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.లేని యెడల మూడో తారీకు నుండి సమ్మె చేయడం జరుగుతుందని, రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలతో విధుల్లో పాల్గొన్న వైద్య సిబ్బంది

ముత్తారం, ప్రభాతవార్త.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి మీద తప్పుడు ఆరోపణలను ఖండిస్తూ ముత్తారం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో మంగళవారం వైద్య సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి విధుల్లో పాల్గొన్నారు. జిల్లా వైద్యాధికారి ఇటీవల జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎలాంటి పర్మిషనల్ లేకుండా నిర్వహిస్తున్న స్కాన్ సెంటర్‌లను తనిఖీ చేసి, పర్మిషన్ తీసుకోవాలని ఆదేశించిన సందర్భంలో ఆగౌరవ పరుస్తూ ప్రైవేట్ ఆసుపత్రి సిబ్బంది చేసిన తప్పుడు, అబద్ధపు ఆరోపణలను ఈ సందర్భంగా వారు ఖండించారు.



## ఉచిత మెగా వైద్య శిబిరం

ముత్తారం, ప్రభాతవార్త:




ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ సంఘం వారికి కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వారిచే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గౌడ సంఘం నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా 120 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దీక్షిత్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, దాసరి చంద్రమౌళి గౌడ్, అల్లాడి యాదగిరి రావు, చేరాల వెంకటేష్, గౌడ శెట్టి సత్తయ్య, కె.సన్నీ, మెడికవర్ మార్కెటింగ్ మెనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులున్నారు.

## స్ఫూర్తి కేంద్రంలో పుట్టినరోజు వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణానికి చెందిన కైబెరెడ్డి సాగర్ వందన దంపతుల కూతురు సాన్వీక పుట్టినరోజు వేడుకలను మంగళవారం స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కూతురి పుట్టిన రోజున సేవ కార్యక్రమం చేయాలనే ఉద్దేశంతో స్ఫూర్తి కేంద్రంలో జన్మదిన వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు.



# మెట్‌పల్లి వార్త



## అర్హతలేని వైద్యులు చికిత్స నిర్వహిస్తే చర్యలు తప్పవు

**-మెట్‌పల్లి లో జ్యోతి క్లినిక్ సీజ్**

**-జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:





ఎలాంటి అర్హతలు లేకుండా వైద్యులమని చెబుతూ ప్రైవేట్ ఆసుపత్రిలు,క్లినిక్‌లు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. ఆకస్మికంగా తనిఖీ చేశారు.మెటుపల్లి పట్టణంలో ఎలాంటి అనుమతులు,అర్హత కలిగిన వైద్యులు లేకుండా రోగులకు చికిత్సలు చేస్తున్న జ్యోతి క్లినిక్కు జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి మూసి వేయించారు.అనంతరం క్లినిక్ నిర్వాహకులను పోలీస్ వారికి అప్పజెప్పడం జరిగిందని తెలిపారు.ఈసందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ.. జిల్లాలోని పట్టణ కేంద్రాలు,గ్రామాల్లో ప్రభుత్వ గుర్తింపు లేకుండా ఆర్‌ఎంపీలు ఆసుపత్రిలు నిర్వహిస్తే,అర్హత కలిగిన డాక్టర్లు లేకుండా చికిత్సలు అందిస్తున్న వాటిపై కటిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ తనిఖీలలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.ఆకుల శ్రీనివాస్,మండల వైద్యాధికారి డాక్టర్ ఎలాల అంజిత్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి

**మున్సిపల్ కమిషనర్ మోహన్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధిలో ప్రజలు పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని,పరిసరాల పరిశుభ్రత వల్ల ఎలాంటి వ్యాధులు దరిచేరవని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.పట్టణంలోని పొడి వనరుల సేకరణ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ మోహన్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..పట్టణంలోని ఇళ్లలో నుంచి వెలువడే పొడి చెత్తను ప్రతి ఒక్క ఆటో డ్రైవర్లు ప్రతిరోజు పొడి చెత్తను పొడి వనరుల సేకరణ కేంద్రానికి తరలించాలని ఆదేశించినారు.ఒకవేళ సిబ్బంది నిరక్ష్యంల్ని వహించి పొడి చెత్తను బయట ఎక్కడ అమ్మిన కఠిన చర్యలు తప్పవని తెలిపారు. పట్టణ ప్రజలు తడి చెత్త,పొడి చెత్త వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో డి ఈ నాగేశ్వరరావు,ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్, నరేష్,తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల వార్త

# సేకరించిన ధాన్యం తరలింపునకు ప్రత్యేక చర్యలు

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 150 లారీలు అదనంగా సిద్ధం ధాన్యం విక్రయించిన తర్వాత రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం తరలింపులకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలో యాసంగి సీజన్లో ధాన్యం సేకరణ తరలింపు తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయం మంగళవారం సమావేశం నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఆయా మండలాల వారిగా ఎంత ధాన్యం ఉత్పత్తి అయిందో వ్యవసాయ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఐకెపి, పిఎసిఎస్, డిసిఎంఎస్ తదితర కేంద్రాల ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారు ఎంత మిల్లులకు తరలించారో ఆరా తీశారు. ఈనెల 28 వరకు మొత్తం 50 వేల మెట్రిక్ టన్నులు సేకరించామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతులు ధాన్యం విక్రయించడంలో ఎలాంటి ఇబ్బందులు పడవద్దని సీఎం రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని గుర్తు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు ఒప్పందం చేసుకున్న లారీల కాంట్రాక్టర్ జిల్లాలోని ఐదు రూట్లలో దాదాపు 500 లారీలు సమకూర్చాల్సి ఉందని తెలిపారు. సదరు కాంట్రాక్టర్ 180 లారీల వరకు సమకూర్చడంతో దాన్యం తరలింపులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికిప్పుడు ధాన్యం తరలింపునకు ప్రత్యామ్నాయంగా జిల్లాలోని వంద లారీలను అలాగే రైస్ మిల్లర్ల పరిధిలోని 50 లారీలను సిద్ధంగా ఉంచామని తెలిపారు. రుద్రంగి, చందుర్తి, కోనరావుపేట, బోయిన్పల్లి, ఇల్లంతకుంట తదితర మండలాల్లో సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. కూలీల ఇబ్బంది లేకుండా కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేములవాడ నియోజకవర్గంలోని 74 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసి, నేటి నుండి వెంట వెంటనే తరలించాలని విప్ అధికారులను ఆదేశించారు. రైతులు ఆందోళన చెందవద్దు ధాన్యం తరలించే విషయం అధికారులు చర్యలు తీసుకుంటున్నారు . ఆయా శాఖలు సమన్వయంతో పనిచేసి ధాన్యం సేకరించాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించిన తర్వాత ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. ధాన్యం విక్రయించిన రైతులు సంబంధిత స్లిప్పు పొందిన తర్వాత వారికి ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు . రైస్ మిల్లర్లకు ధాన్యం తరలింపు విషయం అధికారులు చూసుకుంటారని విప్ స్పష్టం చేశారు. రుద్రంగి పరిధిలో. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అలాట్ చేసిన రైస్ మిల్లులకు తరలిస్తూనే స్థానిక ఏ.ఎం.సి. గోడౌన్లో కూడా నిల్వ చేయాలని విప్ ఆదేశించారు. దాన్యం కొనుగోలు చేసిన వెంటనే తరలించే లా అధికారులు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఇంకా జిల్లాలోని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ ఇచ్చేందుకు ముందుకు రాకపోతే అపరాల్ పార్క్ లోని గోదాములు, ఏఎంసీ గోదాంలో దాన్యం విలువ చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారని వెల్లడించారు. రైతులు ఈ విషయంలో ఆందోళన చెందవద్దని సూచించారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో సన్న వడ్లు పండించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సేకరిస్తుందని తెలిపారు. తమ గ్రామాలు ఏఏ మిల్లులకు అలాట్ చేశారో వారు సన్నధాన్యం తరలిస్తారని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి మద్దతు ధరతో పాటుగా బోనస్ కూడా పొందాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డీ సి ఎస్ ఓ వసంత లక్ష్మి, డిఎం రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలీ బేగం, డిసిఓ రామకృష్ణ, డి టి వో లక్ష్మణ్, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, ఐకెపి ఏ.పి.ఎం.లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## భార్య కాంగ్రెస్ భర్త బి ఆర్ ఎస్

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండలంలోని జవహర్ లాల్ నాయక్ తండా గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక సభ్యురాలు భూక్య విజయ భర్త కిసాన్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీలో సభ్యురాలు కాగా విజయ భర్త కిసాన్ ఈ నేల 27 వ తేదీన వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ మీటింగ్ వెళ్లడం జరిగిందని కిసాన్ భార్య విజయను ఇందిరమ్మ ఇండ్ల కమిటీ నుండి తొలగించినట్టు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ మంగళవార పేర్కొన్నాది ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీలో ఎవ్వరైనా సరే పార్టీ సిద్ధాంతలను ఉల్లంగిస్తే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని శాఖ పరమైన ఎలాంటి పదవిలో ఉన్న తొలగించడం జరుగుతుందాని మండల శాఖ అధ్యక్షులు భూత శ్రీనివాస్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు ఇట్టి విషయమై విజయను వివరణ కోరగా తన భర్త కిసాన్ మొదటి నుండి బి ఆర్ ఎస్ పార్టీ కి పని చేస్తున్నాడని తను వేరే పార్టీ మీటింగ్ లకు వెళుతే పార్టీ క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని కానీ తన భర్త చేసిన పనికి తనపై చర్యలు చేపట్టడం బాధకరమని అన్నారు

## లగిశెట్టి వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కేడీసీఎంఎస్ ఫర్టిలైజర్ ప్రోప్రేటర్ ప్రణయ్ బర్త్డే ను పురస్కరించుకొని లగిశెట్టి శ్రీనివాస్ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు పండ్ల ను తన మిత్రులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లను అందజేసి కేక్ కట్ చేసి మిత్రుడు ప్రణయ్ కి మిత్రులు బర్త్డే విషెస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్, ప్రశాంత్, సాయి, నవీన్ రెడ్డి, శివ తిలక్, శ్యామ్, తదితరులున్నారు..

# మే డే వారోత్సవాలను విజయవంతం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మే డే వారోత్సవాలను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు గీసే బిక్షపతి పిలుపు నిచ్చారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రం లోని పంచాయతీ కార్యాలయం ఆవరణలో మే డే వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భారత దేశంలోని పెట్టుబడి దారులకు లాభం చేకూరేలా దేశ సంపదను కట్ట బెడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేస్తుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి యాజమానులకు కార్మికులను బానిసలు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకవచ్చిందన్నారు. పెట్రోల్, డీజిల్ తో పాటు నిత్యావసర ధరలను విపరీతంగా పెంచుతూ, పెరిగిన ధరలకు అనుకులంగా కార్మిక వేతనాలు అమలు చేయకుండా యజమానులకు ఊడిగం చేసే విధాలానాలకు బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న అన్ని రకాల కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపుతామని, డిమాండ్ లను నెరవేరుస్తా మని హామీ యిచ్చి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం



యిచ్చిన హామీలను నెరవేర్చవరకు పెద్ద ఎత్తున ఉద్యమలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. 139 మే డే వారోత్సవాల నిర్వహణ లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కార్మిక మహా ప్రదర్శన సభలో పలు కార్మిక సంఘాలు అనుబంధ రంగాలతో పలు రంగాల్లో పని చేస్తున్న కార్మికులు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు దమ్మన్నపేట అంజా గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల సకులవ్వ, కోశాధికారి బరిగేల బిక్షపతి, సంగం దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాసాబాసగా కాంగ్రెస్ విస్తృతస్తాయి సమావేశం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం రాసాబాసగా మారింది. రాష్ట్ర పరిశీలకులు,. ప్రభుత్వ విప్ ఎదుటే వాగ్వివాదనికి దిగడం కలకలం రేపింది. పీసీసీ మాజీ అధికార ప్రతినిధి చీటీ ఉమేష్ రావు మాట్లాడుతుండగా నియోజకవర్గం ఇంచార్జి కేక్ మహేందర్ రెడ్డి అనుచరులు వేదిక వద్దకు దూసుకొచ్చారు. ఓడిపోతున్న వారికే టికెట్ ఇస్తున్నారన్న పీసీసీ మాజీ అధికార ప్రతినిధి చీటీ ఉమేష్ రావు అనగానే ఉమేష్ రావు సమావేశం నుండి వెళ్లిపోవాలంటూ ఆందోళనకు దిగిన కేకే మహేందర్రెడ్డి అనుచర వర్గం దీంతో సమావేశం గందరగోళంగా మారింది. సిరిసిల్లలోని కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా విస్తృతస్థాయి కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న పిసిసి మాజీ అధికార ప్రతినిధి ఉమేష్ రావు మాట్లాడుతున్న క్రమంలో ఓడిపోతున్న వారికి టికెట్లు ఇస్తున్నారు అంటూ అసహనం వ్యక్తం చేశారు. దీంతో కేకే మహేందర్రెడ్డి అనుచర వర్గం ఒక్కసారిగా స్టేజి వద్దకు దూసుకెళ్లారు. ఉమేష్ రావు సమావేశం నుండి వెళ్లిపోవాలంటూ ఆందోళన దిగారు. కొద్దిసేపటి వరకు ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. నాయకులు కలగజేసుకొని సముదాయించే ప్రయత్నం చేసినప్పటికీ చాలా సేపటి వరకు ఆందోళన నెలకొంది . జిల్లా రాష్ట్ర స్థాయి పరిశీలకులు ఎదుటే నేతలు ఆందోళనకు దిగడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. చివరకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలగజేసుకొని నాయకులను సముదాయంచారు. తరువాత సమావేశం కొనసాగించారు



# జిల్లా ఎస్పీ వీర్నపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

వీర్నపల్లి ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ల పరిసరాలు, పలు స్టేషన్ రికార్డులు, పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల వివరాలతో పాటు గతంలో జరిగిన సంఘటనల వివరాలు, స్టేషన్ల పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలతో పాటుగా సిబ్బంది నిర్వహించే విధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐ పి ఎస్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యాదు లపై తక్షణమే స్పందించి వారి సమస్యను తెలుసుకొని వారికి భరోసా నమ్మకం కల్పించాలని, చట్టపరిధిలో సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పెట్రోలింగ్ సమయంలో తప్పని సరిగా రౌడీ, షీటర్ల హిస్టరీ తో పాటు అనుమానిత వ్యక్తులను తనిఖీ చేస్తూ వారి ప్రస్తుత స్థితిగతులపై అరా తీయాలని, మత్తు పదార్థాలపై, సైబర్ నేరాలపై ముమ్మరంగా గ్రామాల్లో ప్రజలకు, యువతకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై ,అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు. అధికారులకు, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారుఇట్టి స్టేషన్ తనిఖీల్లో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు రమాకాంత్, ఎల్లగౌడ్ సిబ్బంది ఉన్నారు.



## నూతన యన్.సి.సి. కల్నల్ సన్మానించిన నరేందర్ రెడ్డి

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**

నేటి సమాజంలో విద్యార్థుల్లో దేశభక్తిని రెట్టింపు ఉత్సాహంతో పెంపొందించాలని, దేశాన్ని రక్షించడానికై అన్ని వేళలల్లో అందుబాటులో ఉండాలని తద్వారా సమాజంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్ లో కల్నల్



అధికారి ఎ.కె.జయంతనీ సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యన్.సి.సి విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే విధంగా, సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలిపారు. యన్.సి.సి వారి విధివిధానాలు చాలా ప్రశంసనీయమైనవన్నారు. పౌరులకు రక్షణ కవచంలాంటివని అభివర్ణించారు.విద్యార్థులకు పలు నైతిక విలువలతో పాటు దేశ రక్షణకు సంబందించిన విషయాలు భోదించడం చాలా గర్వించదగ్గ విషయమని చెప్పారు.పాఠశాల అధినేత నరేందర్ రెడ్డి సారథ్యంలో విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణను ఇవ్వడం జరుగుతున్నదన్నారు. సమాజ హితమైనవని, సమాజ అభివృద్ధికి తోడ్పడుతాయని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, యన్.సి.సి. అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు...

**మానకొండూర్,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని సదాశివపల్లి ,ఖాదర్ గూడెం గ్రామాలలో




పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. రెండు గ్రామాలలో 415 పశువులకు టీకాలు వేయడం జరిగిందని డా .అరవింద్ రెడ్డి,డా .సుష్మిత తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రఫుల్లా,విజయలక్ష్మి,మమత,సంధ్యా రాణి,కనకయ్య ,పోచయ్య,రాజయ్య ,కొమురమ్మ ,మల్లయ్య ,వెంకటయ్య,మరియ, రైతులు పాల్గొన్నారు.

## కమలాపూర్ లో ఫోటో థెరపీ సేవలు ప్రారంభం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ కమ్యూనిటి హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి)లో ఫోటోథెరపీ సేవలు అందిస్తున్నట్లు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ నరేష్ తెలిపారు. కామెర్లతో బాధపడుతున్న నవజాత శిశువులకు ఉచిత చికిత్సను అందిస్తుంది. ఈ ప్రభుత్వ ఆసుపత్రి ఇప్పుడు ఈ ముఖ్యమైన సేవను రోగులకు ఎటువంటి ఖర్చు లేకుండా అందిస్తుందని సూపరిండెంట్ డాక్టర్ నరేష్ తెలిపారు.



## ఎర్త్ ఫౌండేషన్ యువతను బాధ్యతాయుతమైన స్థానంలో నిలుపుతుంది జగిత్యాల సి ఐ వేణు గోపాల్

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త**

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసు, డిఫెన్స్ పరీక్షల ఉచిత శిక్షణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉచిత షూ పంపిణీ కార్యక్రమం ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ ముద్రబోయిన రాజు అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా జగిత్యాల సి ఐ వేణు



గోపాల్ పాల్గొని విద్యార్థులు దేశ రక్షణ రంగంలో ఉద్యోగాలు చేయుటకు ముందుకు వచ్చేలా చేసిన ఎర్త్ ఫౌండేషన్ కి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కచ్చితమైన ప్రణాళికతో చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని ఎర్త్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కార్యక్రమం అందరూ సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు మరొక అతిథి అబాకస్ నిపుణులు గంగాధర్ పాల్గొని ఎర్త్ ఫౌండేషన్ జగిత్యాల యువత కోసం ఆర్మీ శిక్షణ ఇవ్వడం మంచి శుభపరిణామం అని, తనవంతుగా విద్యార్థులకు మ్యాథ్స్ మెళుకువలు నేర్పేల సహకారం అందిస్తా అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు, సీనియర్ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, స్పెక్ట్రమ్ ఇన్స్టిట్యూట్ ఎండి నాగరాజు, ట్రైనర్ అనిల్ విద్యార్థులు పాల్గొన్నారు

## ఉగ్రదాడిలో మృతులకు కొవ్వత్తుల నివాళి

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పహల్గాంలో ఉగ్రదాడిలో మరణించిన అమాయక్కులైన పర్యాటక మృతులకు సంతాపం తెలియజేస్తూ పెద్దపల్లిలో ఐటిఐ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టే లక్ష్మయ్య ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



అమాయక పౌరులపై జరిగిన ఈ దాడులు బాధాకరమని, సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబాలకు ఈ కష్ట సమయంలో ధ్యైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుంటి కుమార్, ప్రధాన కార్యదర్శి చింత పండు రాజమల్లు, ఆర్గనైజింగ్ కృష్ణారెడ్డి, గండు వెంకన్న, కోశాధికారి దీటి సతీష్, సలహాదారు కొమ్ము సుధాకర్, చింతపండు కొమురయ్య, చంద్రారెడ్డి, దశరథం, రామస్వామి, రాజయ్య, చంద్రయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.

## పొద్దు తిరుగుడు కొనుగోళ్లు చేపట్టాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో వడ్ల కొనుగోలుతో పాటు పొద్దుతిరుగుడు పంటను కొనుగోలు చేయాలని బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం పేర్కొన్నారు. మండల కేంద్రములో మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వడ్లు కొనుగోళ్లను వేగవంతం



చేయాలన్నారు. అంతేకాకుండా కొనుగోలు చేసిన ధాన్యం తరలించడానికి లారీలా కొరత ఎక్కువగా ఉందన్నారు. మండల అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ధాన్యం తరలింపులో జాప్యం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఆయా గ్రామాల్లో రైతులు పండించిన పొద్దు తిరుగుడు పంటను కొనే నాదుడు లేడన్నారు. పంట కొనుగోలు చేయాలనీ రైతులు కార్యాలయానికి వచ్చిన అధికారుల స్పందన కరువ న్నారు.ధాన్యం కొనుగోళ్లలో ఇదే విధంగా జాప్యం జరిగితే రైతుల పక్షాన నిరసన తెలుపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్,నాయకులు పినికాశి అనిల్, తుమ్మనపెల్లి కమలాకర్ రావు, ఎగుర్ల బీరయ్య,బూత్ అధ్యక్షులు రేగుల అజయ్, గొర్రె అఖిల్, పండగ ప్రశాంత్, అక్షయ్, ముఖేష్ పాల్గొన్నారు.

## ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ నిమిత్తం సర్వే సకాలంలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**


ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ నిమిత్తం సర్వే సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వేములవాడ ఆలయ రోడ్డు విస్తరణ, భూ సేకరణ పనుల పై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ వేములవాడ ఆలయం వద్ద రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి అవసరమైన భూసేకరణ చేసేందుకు తొలగించాల్సిన నిర్మాణాల ప్రతిపాదనలను 4 టీంల ద్వారా సర్వే చేసి అందించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భూ సేకరణ చట్టం 2013 సెక్షన్ 12 ప్రకారం భూసేకరణ నిమిత్తం సర్వే చేసే పూర్తి అధికారాలు మనకు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన పెంచుకొని ఏప్రిల్ చివరి నాటికి సర్వే పూర్తి చేసి ప్రతిపాదనలు భూ సేకరణ తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధ భాయి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఈ ఈ ఆర్ బి రమణయ్య, ఈ ఈ మిషన్ భగీరథ జానకి, ఫారెస్ట్ అధికారులు, పాల్గొన్నారు.



## డ్రైనేజిలో మురుగు నీటిని తొలగించరా!

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

డ్రైనేజిల్లో పేరుకుపోయిన మురుగు నీటిని ఎప్పుడు తొలగిస్తారని గల్లీ వాసులు ప్రశ్నిస్తున్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రములోని పాత తహసీల్దార్ కార్యాలయం నుండి రహీంఖాన్ పేటకు వెళ్లే దారి పక్కన నిర్మించిన డ్రైనేజి మురుగు నీటితో పూర్తిగా నిండి పోయింది.సంబంధిత అధికారి మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.అంతే కాకుండా మురుగు నీటితో నిండిన డ్రైనేజిలో మంచి నీటి పైపు లైన్ ఉండటంతో మంచి నీరు కలుషితం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వీటి వల్ల కాలనీ వాసులు అనారోగ్య బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గత కొద్ది రోజులుగా అదే విధంగా మురుగు నీరు పేరుకుపోయిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. మండల కేంద్రములోనే ఈ విధంగా ఉంటే మిగతా గ్రామాల్లో పారిశుద్యం ఏ విధంగా ఉంటుందో చెప్పాల్సిన అవసరం లేదు.ప్రత్యేక పాలన అంటే ఇదేనా అని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజిలో ఉన్న చెత్తను తొలగించి వ్యాధులకు గురి కాకుండా చూడాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



కరీంనగర్ వార్త

# పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టం సరిగ్గా అమలు చేయాలి

## నేర సమీక్ష సమావేశంలో సిపి గౌస్ ఆలం

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్ను సరైన పద్ధతిలో అమలు చేయాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కమిషనరేట్ పోలీసులతో నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శిస్తూ సిబ్బంది పనితీరును పర్యవేక్షి ంచాలని సూచించారు. డివిజన్ల వారీగా ఏసీపీ అధికారులు ప్రతి నెలా నేర సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఆకస్మికంగా తలెత్తే శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కొనేందుకు సిబ్బంది లాఠీలు, హెల్మెట్లు వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ఎస్ హెచ్ ఓలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై, ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు పోలీస్ స్టేషన్ మేనేజ్మెంట్ను సక్రమంగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ సరైన పద్ధతిలో ఉండాలని, నమోదైన కేసుల వివరాలు సీసీటీఎన్ఎస్లో నమోదు చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డుల్లో నమోదు చేయాలని, వదిలివేయబడిన వాహనాలను వేలం వేసేందుకు పై అధికారులకు తెలియజేయాలని చెప్పారు. రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, పాయింట్ బుక్ల ఏర్పాటు, సమన్ల జారీ వంటి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. డివిజన్ను సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్కు ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్ను ఇంచార్జ్గా నియమించాలని, తిరిగి సెక్టార్లను రెండు మూడు గ్రామాలతో కలిపి సబ్సెక్టార్లుగా విభజించి వాటికి పోలీస్ కానిస్టేబుళ్లను కేటాయించాలని ఆదేశించారు. దీని ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడంతోపాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన కొత్త సమాచారం సేకరించి నమోదు చేసుకోవాలని అన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గంజాయి నిర్మూలనలో భాగంగా స్థానిక పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్నందున ప్రజల్లో వాటిపై అవగాహన పెంచాలని, పెండింగ్ వారెంట్లను అమలు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించి, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హోల్స్గా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కమిషనరేట్ వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లకు, అధికారులకు కేటాయించిన వాహనాలను తనిఖీ చేసి వాటిని సక్రమంగా వినియోగించాలని, డ్రైవర్లకు ఎప్పటికప్పుడు సరైన శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీ నారాయణ, రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్, ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధర, అడిషనల్ ఎస్పీ నరేందర్, ఏసీపీలు వెంకటస్వామి (టౌన్), హుజూరాబాద్ ఏసీపీ సిహెచ్ శ్రీనివాస్, యాదగిరి స్వామి (ట్రాఫిక్), శ్రీనివాస్ (ఎస్బి), మాధవి (ఫంక్షనల్ వర్టికల్స్), వేణుగోపాల్ (సీటీసీ), కాశయ్య (సీసీఎస్) లతో పాటు కమిషనరేట్లోని అన్ని విభాగాల, పోలీస్ స్టేషన్ల, సర్కిల్లకు చెందిన ఇన్స్పెక్టర్లు, హెడ్ క్వార్టర్స్ లోని అన్ని విభాగాల రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ హెచ్ ఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నీట్ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి డిఆర్ఓ వెంకటేశ్వర్లు

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం మే 4న జరిగే నీట్ యుజి ప్రవేశ పరీక్షకు జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని డిఆర్ఓ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లా పరిధిలో నీట్ యుజి ప్రవేశ



పరీక్ష రాసే 2975 మంది విద్యార్థుల కోసం 7 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించామని తెలిపారు. పరీక్షకు ఒక రోజు ముందే పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షి ంచాలని అధికారులను ఆదేశించారు. మే 4న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 130 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇవ్వాలని, మధ్యాహ్నం 130 నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందన్నారు. 140 లోపు విద్యార్థులు డాక్యుమెంట్ వెరిఫికేషన్ (ఐడి కార్డు అలాటెడ్ సెంటర్) పూర్తి చేసుకుని పరీక్ష హాల్ కు చేరుకోవాలని సూచించారు. నీట్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నీట్ పరీక్ష జిల్లా కోఆర్డినేటర్ పంకజ్ కుమార్, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి పవన్ కుమార్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎంపీడీసీఎల్ ఏడిఈ లావణ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఏసిపి మాధవి, అగ్నిమాపక డీఎఫ్ఓ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# దేశం లో పెద్ద స్కాం ముస్లిం వక్ బోర్డు....

## బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర....

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

వక్ఫ్ నిబంధనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మెరుగుపరచడానికి, పేద మధ్యతరగతి ముస్లింల ప్రయోజనాలు, సంక్షేమం అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం వక్ఫ్ (సవరణ) చట్టం చేపట్టిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు, వక్ఫ్ బోర్డు సవరణ కమిటీ తిమ్మాపూర్ మండల ప్రోగ్రాం కన్వీనర్ బూట్ల శ్రీనివాస్ అధ్యక్షతన వక్ఫ్ చట్ట సవరణ 2025 జన జాగరణ అభియాన్ మండల కార్యశాల ప్రోగ్రాం సోమవారం రోజున కొత్త పల్లి లోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి ఆయన మాట్లాడుతూ వక్ఫ్ అనేది ఇస్లామిక్ చట్ట ప్రకారం ఇవ్వబడిన తిరిగి ఇవ్వలేని దాతృత్వ నిధి అన్నారు. భారతదేశంలో 1996 నుండి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. 2018 కేంద్రీయ వక్ఫ్ పరిషత్ నివేదిక ప్రకారం భారత్లో 10 లక్షల కోట్లకు పైగా అంచనా విలువ కలిగిన ఎనిమిది లక్షల ఎకరాలకు పైగా వక్ఫ్ కు ఆస్తులు ఉన్నాయని తెలిపారు. అయితే వక్ఫ్ యొక్క పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి , బోర్డులో ఎవరు ఎవరికి జవాబు దారి గా ఉండడం లేదని , ఆ కారణం చేతనే మోడీ ప్రభుత్వం వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్ఫ్(సవరణ) చట్టం2025ను ప్రవేశపెట్టిందన్నారు. ప్రధానంగా వక్ఫ్ పెద్ద మొత్తంలో ఆస్తులు కలిగి ఉన్న ముస్లిం సమాజ ప్రయోజనాలు ,సంక్షేమం అభివృద్ధి కోసం వక్ఫ్ పనిచేసిన దాఖలాలు ఏమీ లేవని, ముస్లిం సమాజాన్ని దోచుకుందని ఆరోపించారు. ముస్లిం ప్రజా సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన వక్ఫ్ భారత్లో అన్నింటికన్నా పెద్ద స్కామ్ గా తయారైందన్నారు. లక్షల కోట్ల ఆస్తులు కలిగి ఉన్న వక్ఫ్ ముస్లిం సమాజ సంక్షేమ, అభివృద్ధి కోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. ఈరోజుకి 31 శాతం ముస్లింలు దారిద్ర్యరేఖకు దిగువనే జీవితాలను గడుపుతున్నారని , వారికి చేయూతనివ్వాలనే ఆలోచన వక్ఫ్ ఏనాడూ చేయలేదన్నారు. ప్రధానంగా వక్ఫ్ భూములలో షాపింగ్ మాల్స్, హోటల్లు, వ్యాపార భవనాలు విలసిల్లుతున్నాయి కానీ పేద ముస్లింలకి ఇప్పటికీ ఏ విధమైన ప్రయోజనం చేకూరలేదన్నారు. 80 శాతం వక్ఫ్ భూములు అవినీతి, అక్రమ కబ్జాలకు గురయ్యాని పేర్కొన్నారు. ముస్లిం వర్గాల సేవ కోసం ఉద్దేశించిన వక్ఫ్ భూమి కొంతమంది వ్యక్తులకు రియల్ ఎస్టేట్ వ్యాపార సామ్రాజ్యంగా మారిందన్నారు. 2018 లో కేంద్ర వక్ఫ్ పరిషత్ వెలువరించిన నివేదికలో వక్ఫ్ బోర్డులో ఏలాంటి పారదర్శకత లేదని, అవినీతి పతాకాస్థాయిలో ఉందని పేర్కొన్న విషయాన్ని ఆయనఈ సందర్భంగా గుర్తు చేశారు. 2006 సచార్ కమిటీ నివేదిక ప్రకారం విద్య, ఉద్యోగం, ప్రభుత్వ సేవల పరంగా ముస్లింల పరిస్థితి దళితుల కన్నా అధ్వాన స్థితిలో ఉందని , ఈ పరిస్థితిని మెరుగుపరచకపోతే ఎవరి సంక్షేమం కోసం చట్టం తయారు చేయబడిందో ఆ చట్టం ద్వారానే దోపిడి గురయ్యే అవకాశం ఉందన్నారు. వక్ఫ్ స్కాలర్షిప్ నిధులు నకిలీ లబ్ధిదారుల పేరుతో దోపిడీకి గురయ్యాయని , దీంతో అసలైన పేద ముస్లిం విద్యార్థులు చదువుకునే అవకాశం కోల్పోయారని తెలిపారు. ప్రస్తుతం 70 శాతం వక్ఫ్ ఆస్తులు ఆక్రమణలకు గురయ్యాయని, మిగిలిన ఆస్తులు ,మాల్స్, హోటల్లు, పరిశ్రమలకు నామమాత్రపు లీజుకు కట్టబెట్టారన్నారు. గత వక్ఫ్ బోర్డులో ఉన్న లోపాలను సరి చేస్తూ మోడీ ప్రభుత్వం చట్టంలో సవరణలు చేపట్టిందన్నారు. అయితే ఇన్నాళ్లు వక్ఫ్ ఆస్తులను దోచుకున్నోళ్లకు, సొమ్మును అనుభవించిన కొంతమందికి సవరణ చట్టం మింగుడు పడడం లేదని తెలిపారు. వక్ఫ్ సవరణ చట్టం పేద ముస్లిం సమాజ ప్రయోజనాలు సంక్షేమ అభివృద్ధి కోసమేనని విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి, మోడీ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఇట్టి ప్రోగ్రాంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల కన్వీనర్ వక్ఫ్ బోర్డు సవరణ చట్టం కమిటీ కో కన్వీనర్లు గద్దం శ్రీనివాస్ రెడ్డి , బోనాల మోహన్ ,మండల ఉపాధ్యక్షులు తమ్మనవేణి రాజు, జిల్లా ఓబీసీ కార్యదర్శి ఎర్రోజు లక్ష్మన్ , బీజేవైఎం మండల అధ్యక్షులు గద్దం అరుణ్, బూత్ అధ్యక్షులు బండి స్వామి, తమ్మనవేని మహేష్, గొల్లపల్లి మల్లేశం గౌడ్, సుద్దాల సతీష్, పుట్ట ఓంకార్, లెనిన్, సిరిసిల్ల నర్సయ్య, ఇజ్జగిరి హరీష్, వరుకోలు రాజయ్య, మల్లెతుల అశోక్, వినవంక అంజయ్య, కొత్తూరు శ్రీనివాస్ ,చింతం అంజి తదితరులు పాల్గొన్నారు.



# వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు..

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. వెంకటరమణ...

*మానకొండూర్, ప్రభాతవార్త :*

వైద్య సిబ్బంది విధుల పట్ల, రోగుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. మంగళవారం మానకొండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఆవరణ రికార్డులను పరిశీలించారు. కుక్క కాటుకు, దీర్ఘకాల వ్యాధి రోగులకు అవసరమయ్యే మందులను అందుబాటులో ఉంచుకోవాలని, మార్చి 21న ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించినప్పుడు సూచించడం జరిగిందని నేడు సందర్శించినప్పుడు అదే సూచనలు ఇవ్వడం జరిగిందని అధికారులు తెలిపారు. నెలలో రెండు డెలివరీలు చేయాలని వైద్య సిబ్బందికి సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సల్మాన్, సి హెచ్ ఓ రాజు నాయక్, సూపర్వైజర్ జుబేర్, స్నేహలత, సరోజ, ఎల్లి మునిందర్ పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల కోసం.. జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలలో.. వాటర్ ట్యాంకు, భవనాలపై ఎక్కి నిరసనలు..

## అడ్డుకున్న పోలీసులు..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

పెట్టని తల్లి బువ్వ పెట్టకనేపాయే.. పెట్టిన తల్లైన.. ఆకలైన అందరికి అన్నం పెట్టాలా.. వద్దా..? అంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసం మంగళవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో, ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు దక్కలేదని డబ్బున్న వాళ్లు, ధనికులు రాజకీయ పార్టీల నేతల తల్లిదండ్రుల పేరున ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనాయని, అర్హులైన మాకు దక్కాలేదంటూ జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయం భవనంపైకి వికలాంగుడైన కోటేశ్వర్ పైకెక్కి తన నిరసన వ్యక్తం చేయగా, ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో గరిబోళ్లకు ఇందిరమ్మ ఇండ్లు రాలేదని, ఇండ్లునోళ్లకే ఇండ్లు వచ్చాయని అనేక మంది మహిళలు రోడ్లపై బైఠాయించి ధర్నా, నిరసన చేపట్టి ఆ పక్కనే ఉన్న వాటర్ పైకి ఎక్కడానికి సగదూరానికి చేరుకోగానే అక్కడున్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. మహిళలకు, పోలీసులకు కొద్దిసేపు వాగ్వాదం, పెనుగాలటలు జరిగాయి. జమ్మికుంటలో మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటకు చెందిన కోటేశ్వర్ వికలాంగుడైన తనకు, వికలాంగురాలైన ఇందిరమ్మ ఇండ్లు రాలేదని వందశాతం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులకు వచ్చాయని కోటేశ్వర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. వందకు 5శాతం వికలాంగులకు రిజర్వేషన్ ఉంటుందని అలాంటిది ఏ ఒక్క వికలాంగుడికి సైతం ఒక్క ఇళ్లు మంజూరు కాలేదని మున్సిపాలిటీ పరిధిలో అధికారులు, నాయకులు పైసలు ఇచ్చిన వారికే ఇండ్లు మంజూరు చేసారని, ఇండ్లు పొందిన వారంత రాజకీయ పార్టీల నాయకుల కుటుంబాలేనని కోటేశ్వర్ ఆవేదన వ్యక్తం చేసారు. వికలాంగుల కోటా కింద ఇండ్లు మంజూరు చేయకపోతే కరీంనగర్ కలెక్టరేట్ ముట్టడిస్తామని కోటేశ్వర్ హెచ్చరించారు. ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి 27ఇండ్లు మంజూరుకాగా, అర్హులైన వారికెవరికి ఇండ్లు రాలేదని, ఇండ్లు ఉన్న వారికే ఇండ్లు వచ్చాయని మహిళలు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వంపై దుమ్మెతిపోసారు. వాటర్ ట్యాంకు ఎక్కి నిరసన వ్యక్తం చేయగా, మరికొంత మంది రోడ్డుపై బైఠాయించారు. గ్రామంలో ఏ ఒక్క నిరుపేద కుటుంబానికి ఒక్క ఇండ్లు దక్కలేదని, పైరవీకారులకు మాత్రమే ఇండ్లు దక్కాయని, పైసలు ఇచ్చిన వారికే దక్కాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేసారు. ఇందిరమ్మ సర్కారు వస్తే మాకు ఇండ్లు వస్తదనుకున్నాము.. ? అలాంటిది మానోట్ల మన్నుపోసారని మహిళలు ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామంలో నిజంగా ఇండ్లులేని పేదలందరికి ఇండ్లు ఇవ్వకపోతే తమ ఆందోళన ఉధృతం చేస్తామని మహిళు హెచ్చరించారు. వాటర్ ట్యాంకు ఎక్కకుండా, రోడ్డుపై బైఠాయించకుండా అడ్డుకున్న పోలీసులకు, మహిళలకు కొద్దిసేపు వాగ్వాదం, తోపులాట జరిగింది. రోడ్డుపై బైఠాయించిన మహిళలను, మహిళ పోలీసులు లాగిపడేసారు. దీనితో సిరిసేడు గ్రామంలో రెండు గంటల పాటు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

**జమ్మికుంట మున్సిపల్ కమీషనర్..**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు గాను, రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడుత కింద 351 ఇండ్లు మంజూరు చేసిందని, పారదర్శకమైన సర్వేతో అర్హులైన ఇండ్లులేని నిరుపేదలను అధికారులు ఎంపిక చేసారని, రాష్ట్ర ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్ల నియమ నిబంధనలకు లోబడి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, ఎక్కడ సైతం అక్రమాలకు తావు ఇవ్వలేదని, గొడవ చేస్తున్నావారికి గతంలోనే ప్రభుత్వం వారికి ఇండ్లు ఇచ్చిందని, అలాంటి వారికి తిరిగి మళ్లి ఇవ్వడం జరగదని కమీషనర్ మహ్మద్ అయాజ్ ప్రభాతవార్తకు తెలిపారు.

**ఇల్లందకుంట ఎంపిడివో..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మొదటి విడుతగా మండలానికి 252 ఇండ్లు మంజూరు చేసిందని, అందులో సిరిసేడు గ్రామానికి 27 ఇండ్లు మంజూరు అయ్యాయని, అధికార యంత్రాంగం గ్రామం నుండి ఇండ్లకోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్లకు వెళ్లి నిబంధనలకు లోబడి పారదర్శకమైన సర్వే నిర్వహించామని ఎక్కడ అక్రమాలకు తావు ఇవ్వలేదని, నిజమైన ఇండ్లులేని వారికే ఇండ్లు కేటాయించడం జరిగిందని, మిగతా వారికి ప్రభుత్వం విడతల వారిగా అందిస్తుందని, అందరికి ఒకేసారి రావడం కుదురదని, ఎక్కడ తప్పిదాలు జరగలేదని మండల అభివృద్ధి అధికారి జె పుల్లయ్య ప్రభాతవార్తకు తెలిపారు.





## తెలంగాణ ప్రజలను మరో మారు మోసం చేయాలని చూస్తున్న మాజీ సిఎం కేసిఆర్

### -- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలను మరో మారు మోసం చేయాలని చూస్తున్నాడని మడిపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నారు. మంగళవారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ... భారత రాష్ట్ర సమితి తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ ప్రజానీకం అనేక ఇబ్బందులు పడ్డారని బూటకపు హామీలు ఇచ్చి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన చరిత్ర వారిదనీ అన్నారు. తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు సంవత్సరాల కాలంలో అమలు చేసే పథకాలను ఒక సంవత్సరం కాలంలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబాల రాజు, జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంగ అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు రామిడి సూర్య తేజ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకం పనుల పర్యవేక్షణ

### -- జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస రావు

*కమలాపూర్, ప్రభాత వార్త:*

హన్మకొండ జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు, ఎంపిడివో గుండె బాబు కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించబడుతున్న చేపల చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా వారు పంచాయతీ కార్యదర్శులకు ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పని వేసవికాలంలో ఉదయం ఆరు గంటలకే పని ప్రారంభించాలని, పని ప్రదేశంలో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స సౌకర్యాలు కల్పించాలని, కనీసం 200 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని ఆదేశించారు. కొలతలపై అవగాహన కల్పించాలని, రూపాయలు 307 ప్రకారం పని చేయించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీలో ఎన్ని రకాలు పనులు అయితే ఉన్నాయో అన్ని రకాల పనులు తప్పనిసరిగా చేయించాలని, ప్రతి ఇంటికి ఉపాధి హామీ పథకంలో వ్యక్తిగత ఇంకుడు గుంత నిర్మించాలని, ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండే విధంగా చూసుకోవాలని, ప్రభుత్వ భవనాలకు తప్పనిసరిగా వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణం చేపట్టాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రతి బోరుబావి దగ్గర రీఛార్జ్ స్ట్రక్చర్ ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. నిర్దేశించిన పని దినాల ప్రకారము ప్రతి గ్రామంలో ఉపాధి హామీ సిబ్బంది ఆ గ్రామానికి సరిపోయే పని దినాలు కల్పించని పక్షంలో అట్టి ఉపాధి హామీ ఉద్యోగులపై చర్యలు తీసుకోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ డిటిసి శ్రీధర్ తో పాటు ఏపిఓ రమేష్, ఈసీ కార్తీక్, టిఏ మానస, పంచాయతి కార్యదర్శి విద్యాసాగర్ రెడ్డి, ఎఫ్ఎ రాజ్ కుమార్ తో పాటు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## పెన్షనర్ల ధర్నాలో హుజూరాబాద్ నాయకులు

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:*

చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న పెన్షనర్ల సమస్యను పరిష్కరించాలంటూ మంగళవారం హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద జరిగిన మహా ధర్నాకు హుజురాబాద్ కు చెందిన తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నాయకులు తరలి వెళ్లారు. ఈ ధర్నాలో జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్దన్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయడము సరైనటువంటి విధానం కాదని అన్నారు. పెండింగ్ లో ఉన్నటువంటి ఐదు డిఏ లను వెంటనే విడుదల చేస్తూ నూతన పిఆర్సిని జూలై 2023 నుండి అమలు చేయాలని, మార్చి 2024 నుండి పదవి విరమణ పొందిన పెన్షనర్స్ కు పెన్షనర్స్ బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయాలని ఆయన అన్నారు. పెన్షనర్స్ అంటేనే



వృద్ధులని, అనేక అనారోగ్య సమస్యలకు గురికావడానికి ఆస్కారం ఉన్నందున ప్రతి జిల్లాలో వెల్ నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి వైద్యాన్ని అందించడంతో పాటు కార్పొరేట్, ప్రైవేట్ హాస్పిటల్స్ లో గరిష్ట పరిమితి లేని నగదు రహిత నాణ్యమైనటువంటి వైద్యము పెన్షనర్స్ కి అందునట్లు చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టాప్ర జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు బొంగోని వెంకటయ్య, హుజురాబాద్ శాఖ ఉపాధ్యక్షులు చొల్లేటి మల్లారెడ్డి, దొంత హరికిషన్, కట్ట నాగభూషణాచారి, శనిగరం నరేందర్, చీకట్ల సమ్మయ్య, రావికంటి రామ కృష్ణయ్య, గౌరిశెట్టి సాంబయ్య, సయ్యద్, మునీరుద్దీన్, గరిగ చంద్రయ్య, తాటిపాముల కనుకయ్య, మండల వీరస్వామి, గాజర్ల బుచ్చిరాజం, గాజ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు క్రీడాకారులు ఎంపిక

*హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

ఇటీవల ఖమ్మంలో జరిగిన తెలంగాణ కబడ్డీ అసోసియేషన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలలో హుజురాబాద్ కి చెందిన నలుగురు బాల,బాలికలు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు సొల్లు సారయ్య తెలిపారు. ఎంపికైన వారిలో బాలికల విభాగంలో బి. సాహెల్, జి. శివాని, బాలుర విభాగంలో జి. భరత్, ఎం. అరవింద్ లు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. వీరి ఎంపిక పట్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తిరుపతి, సంయుక్త కార్యదర్శి ఎం. అంజయ్య, హుజురాబాద్ కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షులు మోటం రవీందర్, సీనియర్ క్రీడాకారులు తాళ్ల దామోదర్, కోచ్ కె. రాజ్ కుమార్ లు అభినందించారు.



# కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకి వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూల్ పరిశ్రమల కనీస వేతనాల ప్రతిపాదనలను తక్షణమే గెజిట్ చేసి అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ముగ్దూమ్ భవన్‌లో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకి కనీస వేతనాల సలహా మండలి సభ్యులు ఎండి.యూసుఫ్, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీ వినతిపత్రాన్ని అందజేశారు. గత 10 సంవత్సరాల నుంచి తెలంగాణ రాష్ట్రంలోని కార్మికులకు కనీస వేతనాలు పెరగక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు పడ్డారని ,యాజమాన్యాలు అరకోర వేతనాలు చెల్లించి శ్రమదోపిడికి పాల్పడ్డాయని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు పెంచడానికి కనీస వేతనాల సలహా మండలిని ఏర్పాటు చేసి అనేక దఫాలుగా సమావేశాలు నిర్వహించారని, చివరగా సోమవారం జరిగిన కనీస వేతనాల సలహా మండలిలో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని, కార్మికుల పర్వదినమైన మే 1న రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల సలహా మండలి పంపించిన ప్రతిపాదనలను అంగీకరించి అధికారికంగా ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గెజిట్ చేసి అమలు పరుచుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శులు అఫ్రోజ్ ఖాన్, యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కేడబ్ల్యూ క్రిస్టోఫర్, కార్యవర్గ సభ్యులు దొడ్డిపట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# డీఎంహెచ్‌వో పై పెట్టిన అక్రమ కేసు ఉపసంహరించుకోవాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా వైద్యాధికారిణి పై ఓ ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యం అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోకపోతే ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాల్ని చేపడతామని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఆవునూరి సతీష్ , శంకరయ్య, ఆషాడపు ముఖేష్ డిమాండ్ చేశారు. జిల్లా వైద్యాధికారి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిని సందర్శించి అనుమతి లేని స్కానింగ్ యంత్రాన్ని సీజ్ చేస్తే, జిల్లా వైద్య అధికారి అన్న ప్రసన్న పై ఆసుపత్రి యాజమాన్యం దురుసుగా ప్రవర్తించడమే కాకుండా జిల్లా వైద్యాధికారిపై అక్రమంగా కేసు నమోదు చేయించడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆస్పత్రిలను నడిపిస్తూ, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యం సిండికేట్ గా మారి ఏలాంటి అనుమతులు తీసుకోకుండా ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ పేద ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వైద్యాధి కారిణి పై ఈ విధంగా వ్యవహరించడం సరైంది కాదని పేర్కొన్నారు.

# దేశం అవతల ఉన్న తీవ్ర వాదులకంటే దేశంలో ఉన్న ద్రోహులు అత్యంత ప్రమాదకరం

## బిజెపి అంతర్గాం మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్

గోదావరిఖని, ప్రభాతవార్త:

దేశం అవతల ఉన్న తీవ్ర వాదులకంటే దేశంలో ఉన్న దేశద్రోహులు అత్యంత ప్రమాదకరమని బిజెపి అంతర్గాం మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్ అన్నారు. పహల్గాం ఘటనను ఖండిస్తూ అంతర్గాం మండలంలో మంగళవారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గాంలో టెర్రరిస్ట్‌లు దాడి చేసి 27 మందిని పొట్టన పెట్టుకోవడం హేయమైన చర్యని, దీనికి పూర్తి బాధ్యత పాకిస్తాన్‌దేనని అన్నారు. సింధు నది జలాలు ఆపి పాకిస్తాన్‌ను చావు దెబ్బ తీస్తే సబబు కాదంటూ ప్రతిపక్షం మాట్లాడడం కూడా ద్రోహమేనని అన్నారు. పాకిస్తాన్‌కు నీళ్ల ఆపితే ప్రతిపక్షం గొంతు తడి ఆరుతుందా అని ప్రశ్నించారు. ఇట్లాంటి సంక్లిష్ట సమయంలో ఐక్యతగా ఉండి ఖండిరచాలని, అతి త్వరలో పాకిస్తాన్ దేశాన్ని ప్రపంచ చిత్ర పటంలో లేకుండా చేసే ప్రక్రియ కొనసాగుతుందని, ప్రధాని మోడీకి 140 కోట్ల భారతీయులు అండగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, మాడ



అనిల్ రెడ్డి, అలకుంట మల్లేష్, బాలసాని సత్యం గౌడ్, తమ్మన్నవేణి మల్లేష్, ఆకుల హరీష్, కొల్లూరి పురుషోత్తం, బొంతు రఘు, మాడ ప్రభాకర్ రెడ్డి, బాధవత్ అనిల్ నాయక్, గంగా రాం తదితరులున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిని మర్యాదపూర్వకంగా కలిసిన జనక్

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా నియమిత్కులెన కే.రామకృష్ణా రావును ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట ఐఎన్‌టియుసి నాయకులు నర్సింహా రెడ్డి ఉన్నారు.

# పోగొట్టుకున్న పోన్‌ను అందజేసిన జూలపల్లి పోలీసులు

ప్రభాత వార్త ఎలిగేడు:

జూలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన కీర్తి సతీష్ కుమార్ అనే వ్యక్తి ఫోను పోగొట్టుకొని జూలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోనును గుర్తించి బాధితుడికి అందించినట్లు జూలపల్లి సనత్ కుమార్ తెలిపారు ఫోను ఎవరైనా పోగొట్టుకున్న దొంగతనానికి గురైన ఫోన్ వివరాలను సీఈఆర్ పోర్టల్ లో నమోదు చేసుకుంటే గుర్తించి అందజేస్తామన్నారు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీకాంత్ పాల్గొన్నారు

# కరపత్రాల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:



మేడే కరపత్రాలను సిఐటియు నాయకులు రామగుండం రైల్వే డిపోలో కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి మాట్లాడుతూ రైల్వేలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని, చట్టపరంగా రావాల్సిన బోనస్ అన్ని విభాగాల కార్మికులకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డేను ఈ సారి కార్మిక హక్కుల దీక్షా దినంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. మే డే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న హక్కులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంకూరి మహేష్, లక్ష్మణ్, శివ, బాలాజీ, సతీష్, సాయి చంద్ర, అమృత తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## విద్యార్థులకు అభినందనలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 26, 27, 28 తేదీల్లో సిరిసిల్లలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 3 వ ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్, జూనియర్ వుషు ఛాంపియన్ షిప్, 2వ సీనియర్ వుషు ఛాంపియన్ షిప్ పోటీల్లో గోదావరిఖని ఆర్ఎఫ్‌సిఎల్ టౌన్‌షిప్‌లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సాండా (ఫైటింగ్) విభాగంలో వి.సిద్ధార్థ్ 32 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్, ఎం. హర్ష 56 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్, బి.ఉదంతిక 48 కేజీల విభాగంలో బ్రాంజ్ మెడల్, బి.శ్రీహస్ 22 కేజీల విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించగా, పాఠశాల ప్రిన్సిపల్ రవి, డీన్ రమేష్, కోచ్ కుమార్ వారిని అభినందించారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపెల్లి జిల్లా కోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా వచ్చిన జస్టిస్ సునీతా కుంచాలను మంగళవారం జిల్లా కోర్టులో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సునీతా కుంచాలకు మొక్కను అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు

## మేడే ఉత్సవాల వాల్‌పోస్టర్స్ విడుదల

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో 139వ మే డే ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్స్‌ను యైటింక్లయిన్‌కాలనీలో మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడుతూ మే డేను సింగరేణిలో విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. దేశంలోని కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 49 కార్మిక చట్టాలను కుదించి నాలుగు కోడ్‌లుగా తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టుటకు ఈ మేడే సందర్భంగా ప్రతిజ్ఞ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి వైవి రావు, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కే.రాజరత్నం, బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు బి.అన్నా రావు, బ్రాంచి ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆవుల రవికుమార్, కోశాధికారి ఎన్.వెంకటేశ్వర్లు సత్యనారాయణ, కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి, సీనియర్ నాయకులు కొండ్ర సత్యనారాయణ, నాయకులు ఎజ్జె రాజయ్య, టి.రాజసాగర్, టి.నారాయణ, పుల్లయ్య, కుమారస్వామి, లచ్చన్న, నసీమొద్దీన్ ఖాన్, లెనిన్, ఆంజనేయులు, ఇమ్రాన్ పాషా, రమేష్, రాజశేఖర్, సురేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ ఆస్తుల సంరక్షణకే వక్ఫ్ సవరణ బిల్లు : మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభక్క

చొప్పదండి ప్రభాతవార్త,

ధార్మిక కార్యక్రమాలకు సేవా కార్యక్రమాలకు దాతలు దానం చేసిన ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చూడడం దాతల ముఖ్య ఉద్దేశం సక్రమంగా నెరవేరేలా వక్ఫ్ ఆస్తుల సంరక్షించేందుకే సవరణ బిల్లు 2025 ను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభక్క గాలన్న అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన సంస్థ గా జీవి ఉన్న భారతీయ వక్ఫ్ బోర్డు ఆధీనంలో మన దేశంలోని రాష్ట్ర రాజధానులు పట్టణాలతో సహా మెట్రో నగరాలతో సహా సుమారుగా 39 లక్షల ఎకరాల భూమి ఉంటే కనీసం ఒక్కో ఎకరానికి 500 రూపాయల ఆదాయం కూడా సమకూరడం లేదన్నారువాక్ఫ్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఆదాయం కేవలం వక్ఫ్ బోర్డు మెంబర్స్ ఆధీనంలో ఉండడం గమనర్హం హిందూ దేవాలయాల ద్వారా వచ్చే ఆదాయం ఏ విధంగా అయితే దేవాదాయ శాఖ ద్వారా ప్రభుత్వం ఆధీనంలో ఉంటుందో అదే విధంగా వక్ఫ్ బోర్డు ఆస్తుల వివరణ ఆదాయం కేవలం సంక్షేమ కార్యక్రమాలకు అనగా విద్య వైద్యం స్త్రీ శిశు సంక్షేమం కార్యక్రమాలకు వినియోగించాలని కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తీసుకురావడం జరిగిందన్నారు సవరణ బిల్లును సమర్థిస్తూ దేశంలోని ముస్లిం మత పెద్దలు సైతం భారత ప్రధాని నరేంద్ర మోడీ గారిని



కలిసి అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారని తెలిపారు ఈ సవరణ బిల్లు ముఖ్య ఉద్దేశం దేశంలోని పేద మైనార్టీ ప్రజల అభివృద్ధి కొరకే తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారుభారతీయ జనతా పార్టీ చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల ఇంచార్జ్ ముత్యాల జగన్ రెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఎంపిటిసి తోట కోటేష్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి మొగిలి సారయ్య శ్రీపాద రవి దొంతి సారపు సంపత్ ముని కుక్కల అంజయ్య జక్కుల అంజయ్య దయ్యాల శేఖర్ దూస చిరంజీవి గుండె వెంకటేష్ మొగిలి శంకర్ మహేష్ రాజు కదారి అనిల్ తదితరులు పాల్గొన్నారు



# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**కళ్యాణ లక్ష్మితో పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**గంగాధర.. ప్రభాత వార్త** గంగాధర మండలం మధురానగర్ లో వివిధ గ్రామాలకు చెందిన 131 మంది లబ్ధిదారులకు రూ. 1 కోటి 31 లక్షల 15 వేల 196 రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కళ్యాణ లక్ష్మితో తెలంగాణ రాష్ట్రంలోని పేద,మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తోంది మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలల్లో మహిళలకు ప్రత్యేక స్థానాన్ని కల్పించింది. ఇందిరమ్మ ఇండ్ల పథకంతో గ్రామాల్లో అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తోంది. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధిని సాధించాలి.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, పడాల రాజన్న, సత్తు కనుకయ్య,వేముల అంజి,ఎమ్మార్వో అనుపమ రావు, ఎంపీడీవో రాము తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల కు యువత దూరంగా ఉండాలి

**ఎంచుకున్న ఉద్యోగాల లక్ష్యాల దిశగా ముందుకు వెళ్ళాలి**

**బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్**



**బోయినిపల్లి, ప్రభాతవార్త:** బోయినిపల్లి మండల కేంద్రం లో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు,యువత మాదక ద్రవ్యాలకు,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు,యువత ఎంచుకున్న ఉద్యోగాల లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కోరారు.చెడు వ్యసనాల తో కుటుంబాలు రోడ్డున పడుతాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు బోయిని వేణు యాదవ్,గణేష్ ,సతీష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్నకొండలో చలివేంద్రం ఏర్పాటు

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో గ్రామ ప్రజలు యువత కలిసి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మచ్చ రమేష్.గడ్డం తిరుపతి రెడ్డి. తాళ్లపెల్లి రవి . చాతర్ల శ్రీనివాస్. ఎనగందుల వేణు.గోపు వెంకట్ రెడ్డి.పిట్ట మనోహర్. సోమిడి అనిల్. పూసల మహేష్. తమ్మిడి లచ్చయ్య .ఇరుకుల్ల శంకర్. వాసుదేవ్.కుక్కల బాబు.గర్శకుర్తి లచ్చయ్య. దామెర మధుసూదన్ రెడ్డి. నాయిని కాంతయ్య. మొదుంపెల్లి అజిత్.పసుల అనిల్.రాపర్తి రాజు. గర్శకుర్తి సునీత. మోదుంపెల్లి ఉదయ్. సామిడి అరుణ్.కుక్కల కృపాకర్.అజయ్. తమ్మిడి లక్ష్మణ్.తాల్లపెల్లి కొమురయ్య. తమ్మిడి శంకర్.అవుసుల శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు

# బ్రిడ్జి పనులు చేపట్టండి

**మండల సిపిఎం పార్టీ డిమాండ్**



**బోయినిపల్లి, ప్రభాతవార్త:** బోయినిపల్లి మండలం స్తంభం పల్లి, బోయిని పల్లి, గంగాధర కు వెళ్ళే రహదారి స్తంభంపల్లి గ్రామ సమీపంలో బ్రిడ్జి నిర్మాణం పనులు నిలిచిపోవడం వల్ల బోయినిపల్లికి, గంగాధర కు వెళ్ళే ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు, భారీ వాహనాలు ఇబ్బందికరమైన పరిస్థితి ఎదుర్కొంటున్న తరుణంలో ఇప్పటివరకు ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం ఈ పాలకులనిరక్ష్య వైఖరిగా చెప్పవచ్చు. మరి ఈ మధ్యకాలంలోనే వేములవాడ నియోజకవర్గంలో హనుమాజీపేటకు వెళ్ళే రహదారి బ్రిడ్జి నిర్మాణం, మరియు వేములవాడ పట్టణం ఆనుకొని మల్లారం వెళ్ళే రోడ్డులో ఆ బ్రిడ్జి నిర్మాణం కూడా పూర్తి కావస్తున్న సందర్భంలో మరి స్తంభం పల్లి బ్రిడ్జి ఈ బ్రిడ్జి నిర్మాణాల కంటే మొదలుపెట్టిన సందర్భంలో మధ్యలో ఆగిపోవడం వల్ల సామాన్య ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి యుద్ధ ప్రాతిపదికన వానాకాలం సమీపిస్తున్న సందర్భంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పత్రిక ముఖంగా ప్రజల పక్షాన సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్,డిమాండ్ చేశారు.

# కొండగట్టు అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీతో పోటెత్తింది, వేసవి సెలవులు కావడంతో రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు, అంతేకాకుండా పెద్ద హనుమాన్ జయంతి పురస్కరించుకొని దీక్షలు చేపట్టిన భక్తులు కూడా మండుతున్న ఎండలను లెక్కచేయకుండా కొండపైన గల ఆలయానికి కాలినడకన వచ్చి శ్రీ స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు, సుమారు 20 వేలకు పైగానే భక్తులు వచ్చి శ్రీ స్వామి వారిని దర్శించుకున్నట్టు అంచనా,

# ఆయిల్ ఫామ్ సాగుకు అంగీకర పత్రాల అందజేత

మల్యాల, ప్రభాతవార్త



ప్రభుత్వం రైతులకు ఆయిల్ ఫామ్ సాగుకు అందిస్తున్న ప్రోత్సాహానికి మంచి స్పందన లభిస్తుంది, ఉద్యాన శాఖ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ సాగు వల్ల అధిక లాభాలు పొందవచ్చునని రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు, ఈ మేరకు లోహియా ఎడిబుల్ ఆయిల్ సంస్థ మల్యాల మండలం లో ఆసక్తిగరైతుల నుండి ఆయిల్ ఫామ్ సాగుకు అంగీకార పత్రాలను అధికారులు స్వీకరించారు, ఈ మేరకు మల్యాల లో మంగళవారం పడాల దేవేందర్ అనే రైతు ఆయిల్ సాగుకు అంగీకరిస్తూ ఆయిల్ సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్ కుమార్ కి అంగీకార పత్రాన్ని అందజేశారు,

# దేశానికి మంచి పేరు తీసుకురావాలి

**అథ్లెట్ కు రూ.12,000 ఆర్థిక సహాయం**

**దేశ ఖ్యాతిని చాటేది క్రీడాకారులే**

**బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి బడే నాగ జ్యోతి.**

**ములుగు, ఏప్రిల్ 29, ప్రభాతవార్త:** 35 సార్లు రాష్ట్రస్థాయి అథ్లెట్ పోటీలలో ప్రథమ స్థానం పొంది జాతీయస్థాయిలో జరిగే అథ్లెట్ పోటీలలో పాల్గొని రాష్ట్రానికి పేరు తెచ్చిన తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారుడు కుర్సం రవి ని ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బడే నాగజ్యోతి ఆమె క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆమె ఆయనకు శాలువా కప్పి 12 వేల రూపాయల ఆర్థిక బహుమానాన్ని అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రానున్న రోజులలో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి భారతదేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించే విధంగా క్రీడను పెంపొందించుకోవాలని ఆమె ఆకాంక్షించారు. క్రీడల ఉత్తమ ప్రతిబ కనబరచడం కోసం ఏ అవసరం ఉన్న తన దృష్టి తీసుకురావాలని ఆమె సూచించారు.

# ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ముందుకు సాగుతున్నా

**- రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

కొనరావుపేట, ప్రభాతవార్త.

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ముందుకు సాగుతున్నానని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, తూకం ధాన్యాన్ని త్వరగా తరలించాలని సూచించారు. కొనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హమాలీలతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొనరావుపేట మండలం మర్తన్నపేట, గొల్లపల్లి గ్రామంలో పలు బోర్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ప్రభుత్వ విప్ పరిశీలించారు. కలెక్టర్ గ్రామస్తులతో మిషన్ భగీరథ సరఫరాపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొనరావుపేట మండలంలోని మర్దనపేట 2, గొల్లపల్లి 1, మరిమడ్లకు 1 నూతన మోటార్లను కలెక్టర్ మంజూరు చేశారు. గొల్లపల్లెలో చేతి పంపులోని నీళ్లను జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్ స్వయంగా తాగి రుచి చూశారు. అదేవిధంగా మండలం కేంద్రంలో నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్, ప్రభుత్వ విప్ పరిశీలించారు. లబ్ధిదారులు కలకుంట్ల రమణతో మాట్లాడి ఇల్లు



పూర్తయ్యాక వచ్చి చాయ్ తాగుతానని తెలిపారు. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఎల్లయ్య, తహశీల్దార్ వరలక్ష్మి తదితరులున్నారు.

## బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

కొనరావుపేట, ప్రభాతవార్త.



బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు అజ్మీర మదన్ లాల్ తల్లిదండ్రులకు సూచించారు. పిఎం శ్రీ కొనరావుపేట ఎంపిపి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అజ్మీర మదన్ లాల్ ఆధ్వర్యంలో గ్రామంలో మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని మంగళవారం ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించే సౌకర్యాలను వివరిస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, రాము, సంజీవ్, ఉపాధ్యాయినీలు శృతి, అనూష తదితరులున్నారు.

## పశుగ్రాసం అందజేత

కొనరావుపేట, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గోషాలకు కొనరావుపేట సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి మంగళవారం పశుగ్రాసం అందజేశారు. ఈ మేరకు గోషాల నిర్వహకులకు పశుగ్రామాన్ని ఆయన అప్పగించారు.

## అమ్మపరివార్‌లో అన్నదానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని అమ్మ పరివార్ ఆశ్రమంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిరిపురం వంశీ జయంతి సందర్భంగా తల్లి తండ్రులు సిరిపురం శ్రీనివాస్ మమత దంప తులు మంగళవారం అన్నదానం నిర్వహించారు. వంశీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి పిల్లలకు పంచారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బుచ్చమ్మ, సూర్య, పద్మ, కుమారస్వామి, సరస్వతి, కార్తీక్, బిట్టు, సాన్యా, కళాకారులు కనకం రమణయ్య, మేజిక్ రాజా, మాదరి వాసు, సోగాల వెంకటి, కాశిపాక రాజమోళి, బోడకుంట వెంకట్రాజం, చంద్రపాల్, అట్ల జగ్గయ్య, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ శిబిరం ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని సింగరేణి హైస్కూల్ సెక్టార్ 2 పాఠశాలలో ఉచిత పాలిసెట్ శిక్షణను విజయవంతంగా అమలు చేస్తూ, కొత్తగా ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ వేసవి శిక్షణ శిబిరానికి మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఆసక్తి ఉన్న అర్హత గల ప్రతి ఒక్కరూ సింగరేణి యాజమాన్యం కల్పించే ఈ బృహత్తర అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా ఈ విద్యా సంవత్సరానికి గానూ 1వ తరగతి నుంచి అడ్మిషన్స్ జరుగుతున్నాయని, ఇతర తరగతుల్లో పరిమిత సంఖ్యలో అడ్మిషన్‌లు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, ఉపాధ్యాయినీలు రేష్మ, కళ్యాణి, స్వప్నరాణి, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు కార్యాలయంలో కరపత్రాల ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.:



ప్రపంచ కార్మిక దినోత్సవమే డేను విజయవంతం చేయాలని కరపత్రాలను గోదావరిఖని సిఐటియు కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ మేడే పోరాట దినం స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చికాగో అమరుల స్ఫూర్తితో వర్గ పోరాటాలకు సన్నద్ధం కావాలని, ఎర్రజెండా ఔన్నత్యాన్ని ప్రతిబింబించే విధంగా మేడే నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గోదావరిఖని పట్టణ కార్యదర్శి ఎం.సారయ్య, టాక్సీ అడ్డా అధ్యక్షులు మల్లేష్, నాయకులు మహేందర్, మొగిలి, రవి, తిరుపతి, సాయి, ఆర్.తిరుపతి, శ్రీనివాస్, బేతి రవి, సంజీవ్, జనార్దన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బుద్ధి పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్‌లను ఈఓ పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

## కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయండి

కొనరావుపేట, ప్రభాతవార్త:



అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి పిలుపునిచ్చారు. కొనరావుపేట మండలం కనగర్తిలో హమాలీ కార్మికులతో కలిసి మేడే కరపత్రాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గ్రామాలలోని కార్మికులు, హమాలీలు అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆర్థిక సహాయం

కొనరావుపేట, ప్రభాతవార్త.



మండలంలోని కనగర్తిలో గామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు వెయ్యి రూపాయల చొప్పున మంగళవారం ఆర్థిక సహాయిన్న సిఈవో దుర్గాప్రసాద్ అందజేశారు. తమ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు అండగా నిలుస్తున్నామని, జిల్లాలోని అన్ని గ్రామాల్లో తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగిటి సాగర్, సింగం సురేష్, దడిగే తిరుపతి, బత్తుల రవి, బాలా గౌడ్ తదితరులున్నారు.

మంథని వార్త

## మమత ఆసుపత్రి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



గోదావరిఖని శ్రీ మమత ఆసుపత్రి యాజమాన్యంపై, సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో జిల్లా టిఎన్‌జిఓ అధ్యక్షులు బొంకూరి శంకర్ వైద్య ఉద్యోగులు మంగళవారం రిప్రజెంటేషన్ ఇచ్చి, ఫిర్యాదు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విధులకు ఆటకం కలిగించి, భయభ్రాంతులకు గురి చేసి రిసెప్షనిస్ట్ ఆనంద్‌చే కేసు నమోదు చేయించారని, దీనిపై విచారణ జరిపి ఆసుపత్రి యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ బి.శ్రీరాములు, బి.కిరణ్ కుమార్, వీరగోని శ్రీనివాస్, టిఎన్‌జిఓ హెల్త్ ఫోరం అధ్యక్షులు ఉమా మహేశ్వర్, టిజిఓ హెల్త్ ఫోరం అధ్యక్షులు దేవీ సింగ్, రాష్ట్ర పారా మెడికల్ ఆఫీసర్ల ఫోరం అధ్యక్షులు, ఆర్‌బిఎస్ కె డాక్టర్లు కె.రమేష్, టి.రాజేష్, సాలమ్మ, దయామణి తదితరులున్నారు.

# సింగరేణిలో కార్మిక చట్టాలను అమలు చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలో కార్మిక చట్టాలు అమలు చేయాలని, కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని సిఐటియు రాష్ట్ర నాయకులు ఉల్లి మొగిలి, టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు కె.విశ్వనాథ్, టిసికెఎస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, ఎఐఎఫ్‌టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రత్న కుమార్ డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో జిఎం పర్సనల్ కిరణ్ కుమార్‌కు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సింగరేణి యాజమాన్యం కార్మిక చట్టాలు అమలు చేయడం లేదని, చట్టాలలో రూపొందించిన వాటిని అమలు చేయకుండా దోచుకుంటుందని అన్నారు. ఈనాడు సింగరేణికి వస్తున్న లాభాలలో కాంట్రాక్టు కార్మికుల శ్రమ దాగి ఉన్నదని, ప్రభుత్వ అధికారి సింగరేణి సంస్థకు చైర్మన్ అయి ఉండి ప్రభుత్వం రూపొందించిన చట్టాలు సింగరేణిలో అమలు కాకపోవడం అత్యంత దుర్మార్గమైన విషయమని అన్నారు. ఏండ్ల తరబడి తమ జీవితాలను సింగరేణి సంస్థకు దారాదత్తం చేసిన కాంట్రాక్టు కార్మికులకు



గుండు సున్నా మిగులుతున్నదని, ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం సింగరేణిలో కార్మిక చట్టాల అమలు చేయాలని, వేతనాలు పెంచుతూ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు రామస్వామి, దాముక లచ్చన్న, రవి, సమ్మయ్య, శంకర్, వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

## కరాటే పోటీ విజేత పోగుల రంగయ్యకు బ్లాక్ బెల్ట్ ప్రదానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:




గత రెండు రోజులుగా హైదరాబాద్ నాగోల్‌లో మంకీ ఫస్ట్ కుంగ్ ఫు సెల్ఫ్ డిఫెన్స్ స్పోర్ట్స్ అకాడమీ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో ఇండియన్ గ్రాండ్ మాస్టర్ సిహెచ్. మధున్నయ్య (మదన్ కుమార్), ఫౌండర్ అండ్ చీఫ్ ఎగ్జామినర్ నింజా డి డిగ్రీ అధ్యక్షతన కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్ పోటీలు నిర్వహించారు. పోటీలలో తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి 30 మంది బ్లాక్ బెల్ట్ మాస్టర్లు హాజరయ్యారు. ఈ విభాగంలో గ్రాండ్ మాస్టర్ మధునయ్య పర్యవేక్షణలో స్పారింగ్, కటాస్, కర్రసాము, నాన్ చాక్, తల్వార్ విభాగాలలో విన్యాసాలు ప్రదర్శించి ప్రతిభ కనబరిచిన మాస్టర్లకు వివిధ హోదాలలో బెల్టులు ప్రదానం చేశారు. సుల్తానాబాద్ మండలం నీరుకుళ్ల గ్రామానికి చెందిన పోగుల రంగయ్య బ్లాక్ బెల్ట్ విభాగంలో 2వ డాన్ ఏ గ్రేడ్ సాధించారు. ఈ సందర్భంగా ఆయనకు బ్లాక్ బెల్ట్ ప్రదానం చేశారు. కాగా ఇండియన్ గ్రాండ్ మాస్టర్ మధునయ్య, సంస్థ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అలుగునూరి రాజారావు, వైస్ ప్రెసిడెంట్ సంకె రవీందర్, జాయింట్ సెక్రటరీ బచ్చాల అంజన్న, ట్రెజరీ అసాది పురుషోత్తం, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ సుధాకర్, మధుకర్, మానుపాటి రాజయ్య, మహేంద్రనాథ్ కుమార్, నర్సయ్యలకు బ్లాక్ బెల్ట్ అందుకున్న పోగుల రంగయ్యధన్యవాదాలు తెలిపారు.

## క్వార్టర్ కౌన్సెలింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త:




సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు మంగళవారం క్వార్టర్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో ఎన్‌సి, ఎ, బి, ఓల్డ్ బి, సి టైప్ క్వార్టర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మొత్తం 21 క్వార్టర్లకు గాను 10 మంది అప్లై చేసుకోగా, అర్హత, పదవిని బట్టి 6గురికి క్వార్టర్లను కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎస్ఓటుజిఎం ఆంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ హనుమంత రావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అస్లాం తదితరులున్నారు

## ఫస్టయిడ్, సిపిఆర్‌పై అవగాహన సదస్సు డెమో

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఓసిపి 1 బేస్ వర్క్ షాప్‌లో రెస్క్యూ బృందం ఫస్టయిడ్‌పై అవగాహన సదస్సు, సిపిఆర్‌పై డెమోను మంగళవారం నిర్వహించారు. మెయింటెనెన్స్ సెక్షన్ భారీ వాహనాలపై అగ్ని ప్రమాదాన్ని ఎలా అరికట్టాలి, ఫైర్ ఎక్స్‌ఛేంబర్‌ను ఎలా వాడాలనే దానిపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏరియా రక్షణాధికారి రాంమోహన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్ హాజరై రక్షణపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బేస్ వర్క్‌షాప్ హెచ్ఓడి జివి సత్యనారాయణ, ఐఎన్‌టియుసి నాయకులు జక్కుల దామోదర్ రావు, ఎఐటియుసి నాయకులు నక్క రమేష్, ఎస్అండ్‌డి హెచ్ఓడి జిఎస్ నజీర్ అహ్మద్, అధికారులు శ్రీనివాస్, రఘు కుమార్, రవీందర్, నాయకులు పంజాల వెంకటేశ్వర్లు, ఆర్.రాజేందర్, తుంగపిండి ఆనంద్, కొక్కుల తిరుపతి తదితరులున్నారు.

## పహల్గాంలో జరిగిన దాడిని ఖండిస్తూ ఓదెలలో బంద్

ఓదెల ప్రభాతవార్త:



జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో హిందూ లక్ష్యంగా పర్యాటకులపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసనగా ఓదెల మండల కేంద్రంలో షాపులు హోటల్స్ స్వచ్ఛందంగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో బంధు చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాకిస్తాన్ తీవ్రవాదులు జమ్మూ కాశ్మీర్లో హిందువులే లక్ష్యంగా భారతీయులపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఓదెల గ్రామంలో బందుకు పిలుపునివ్వగానే అన్ని షాప్స్ హోటల్స్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బందుకు మద్దతు ఇవ్వడంతో వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో హిందూ వాహిని ఓదెల మండల సంయోజక్ శాతల్ల కుమార్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తీర్థాల కుమారస్వామి, మేరుగు రంగన్న, ఎంబడి కుమార్, రావర్ల అశోక్, చింతం సత్యనారాయణ, కొక్కుల శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మే1 నుండి 10 వ తేదీ వరకు సమ్మర్ క్యాంపులు

### మండల విద్యాధికారి ఏనగందుల కొమురయ్య

రామగిరి ప్రభాతవార్త:



మే 1వ తారీకు నుండి జూన్ 10వ తారీఖు వరకు రామగిరి మండలంలో సమ్మర్ క్యాంపు లు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి ఏనగందుల కొమురయ్య అన్నారు.ఈ మేరకు మంగళవారం రామగిరి మండలంలోని వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. కావున ఆయా గ్రామాల్లోని విద్యార్థులు మీ గ్రామంలోని పాఠశాలకు వెళ్లి అక్కడ చదువుకోగలరని అన్నారు. అక్కడ వాలంటర్ ద్వారా ఆట పాటలతోనే విద్య నేర్పించడం జరుగుతుందని,చిత్రలేఖనం కూడా నేర్పించడం జరుగుతుందని తెలిపారు. కావున గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల కు వెళ్లే విద్యార్థులు అందరూ సమ్మర్ క్యాంపులో పాల్గొనవచ్చుని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## నూతన ట్రాన్స్ఫార్మ్ (డి టి ఆర్) ప్రారంభం

రామగిరి-ప్రభాతవార్త:



కల్వచర్ల గ్రామంలోని రెండ్లవాడ,శివాలయం విధికి తరచూ కరెంట్ ఓవర్ లోడ్ సమస్య ఉందని గ్రామస్తులు తాజా మాజీ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళారు. తదుపరి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు సమస్యను వివరించగా వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి గ్రామంలో ఓవర్ లోడ్ సమస్య ఉన్న ప్రతిచోట సర్వే చేసి నూతన ట్రాన్స్ఫార్మర్ (డి టి ఆర్) ఏర్పాటు చేయాలని డిఈ కి ఆదేశాలు ఇవ్వగా ఎడి ,ఏఈ , లైన్ మెన్ గ్రామంలో పర్యటించి మూడు చోట్ల అవసరం ఉన్నదని నిర్ణయించి మూడు డి టి ఆర్ ట్రాన్స్ఫర్లను సాంక్షన్ చేయడం జరిగింది. అందులో భాగంగా మొదటి డి టి ఆర్ ను రెండ్ల వాడ,శివాలయం వీధిలో అమర్చడం జరిగింది దానిని మంగళవారం ఏఈ మహేందర్ రెడ్డి,గ్రామ మహిళలు మరియు గ్రామ ప్రజలు,నాయకులు కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు.మిగతా రెండు కూడా త్వరలోనే ప్రారంభిస్తామన్నారు.ఓవర్ లోడ్ సమస్యను తెలిపిన వెంటనే పరిష్కరించిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కి, డిఈ, ఏఈ, ఎడి,లైన్ మెన్ కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొట్టె సందీప్,వేము కనకయ్య, శ్రీనివాస్, బిరుదు లక్ష్మణ్, ఆరెల్లి కొమ్మురయ్య, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి,రెండ్ల రజిత,కోమలత,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ కొలిపాక సారయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల మారుతి,మల్లేష్ గౌడ్,రాజు ,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే కరపత్రాల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

139వ మే డేను కార్మిక హక్కుల దీక్ష దినంగా పాటించాలని కరపత్రాన్ని ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లోని లేబర్ అడ్డాలో సిఐటియు ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బిక్షపతి, ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి మాట్లాడారు మే 1న జరిగే మేడే కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, ఎన్టీపీసీ రామగుండం ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, నాయకులు కనకయ్య, వెంకటేష్, రాధా తదితరులున్నారు.

# తాగునీటి సరఫరా కోసం ప్రత్యేక చర్యలు

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:





గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధర్మపురి పట్టణ ప్రజలకు వేసవిలో మంచినీరు అందించే విషయంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని, ప్రస్తుతం క్షేత్ర ప్రజలకు మంచి నీరు సరఫరాపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్ , ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని 5,13 వార్డుల్లో గల పలు వీధులలో అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డుల్లోని సమస్యలను వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలాపున గోదావరి నది ఉండగా గత ప్రభుత్వంలో పాలకులు మంచినీరు అందించే విషయంలో నిరక్ష్యంల్ల వహించారని విమర్శించారు. మంచినీటి సరఫరా విషయంలో అవసరం ఉన్నచోట్ల బోర్వెల్స్ వేయిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే చింతామణి చెరువులోకి గోదావరి నది నుండి నీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చింతామణి చెరువును మరింత అభివృద్ధి చేస్తామని, గోదావరి నదిలో మురికి నీరు కలవకుండా సివరేజ్ ప్లాంట్ ఏర్పాటు కోసం రూ. 17 కోట్ల నిధులను మంజూరు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ప్రతిపత్రం అందిస్తానని అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో తాగు, సాగునీటి సమస్య పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, మున్సిపల్ డి ఈ వరుణ్, ఏఈలు వినయ్, అశ్రిత్, మున్సిపల్ మేనేజర్ గంగాధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, వేమ రాజేష్, చీపిరిశెట్టి రాజేష్, గాజు సాగర్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ నాయకులు, మాజీ న్యాయశాఖ , గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు, తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ తొలి చైర్మన్ గ జి. రాజేశం గౌడ్ , ఇటీవలే తెలంగాణ రాష్ట్ర లోకాయుక్తగా బాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తి జస్టిస్ రాజశేఖర్ రెడ్డి ని చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా జి. రాజేశం గౌడ్ జస్టిస్ రాజశేఖర్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. నూతన బాధ్యతలు చేపట్టిన జస్టిస్ కి హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజా పరిరక్షణ, పారదర్శకత, మరియు న్యాయబద్ధత కలిగిన పాలనకు ఆయన ఇచ్చే సేవలు ఎంతో విలువైనవిగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. ఇలాంటి సమర్థవంతమైన న్యాయపరమైన నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమని, జస్టిస్ రాజశేఖర్ రెడ్డి అనుభవం, ప్రజాపరమైన బాధ్యతాపూరిత వైఖరి ద్వారా న్యాయవ్యవస్థకు మరింత బలాన్ని తీసుకురావడం ఖాయమని జి. రాజేశం గౌడ్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలువురు ప్రముఖులు, న్యాయవాదులు హాజరై, జస్టిస్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్నేహభావంతో పం ్స్పర చర్చలు కూడా జరిగాయి. ముఖ్యమైన వ్యక్తుల నుండి ప్రశంసలు, ప్రజల నుండి విశ్వాసం ఈ రెండు విలువలతో న్యాయవ్యవస్థ బలోపేతం కావాలి అనే ఆశయంతో ఈ సత్కారం జరిగింది.

# పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ వంజరిపల్లి గ్రామంలో మంగళ వారం రోజున పశు వైద్య పశు సంవర్ధక శాఖ ఉన్నతా ధికారుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మే నెల 14 వరకు జరిగే ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా వంజరిపల్లి లో 25తెల్ల జాతి పశువులకు 208గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మ ్మతి సూక్ష్మజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు గంగాధర్ విశాల్ నరేష్ ఆఫీస్ సబార్డినేట్స్ అనిత వెంకటమ్మ గంగయ్య రాములు రాజు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# పహల్గాం లో జరిగిన దాడిని ఖండిస్తూ ఓదెలలో బంద్

ఓదెల ప్రభాతవార్త:

జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో హిందూ లక్ష్య ్యంగా పర్యాటకులపై జరిగిన దాడి నీ ఖండిస్తూ నిరసనగా ఓదెల మండల కేంద్రంలో షాపులు హోటల్స్ స్వచ్ఛందంగా హిందూసంఘాల ఆధ్వర్యంలో బంధు చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాకిస్తాన్ తీవ్రవాదులు జమ్మూ కాశ్మీర్లో హిందువులే లక్ష్య ్యంగా భారతీయులపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఓదెల గ్రామంలో బందుకు పిలుపునివ్వగానే అన్ని షాప్స్ హోటల్స్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బందుకు మద్దతు ఇవ్వడంతో వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు హిందూ వాహిని ఓదెల మండల సంయోజక్ శాతల్ల కుమార్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తీర్థాల కుమారస్వామి, మేరుగు రంగన్న, ఎంబడి కుమార్, రాచర్ల అశోక్, చింతం సత్యనారాయణ, కొక్కుల శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# వేసవి పాఠశాలల్ని విజయవంతం చేయాలి

## -ఎంఈఓ మహేష్

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మే1న ప్రతిష్టాత్మకంగా ప్రారంభంకానున్న వేసవి పాఠశాలల్ని వాలంటీర్లు విజయవంతం చేయాలని మండ లా విద్యాధికారి సిరిమల్ల మహేష్, కోరారు. ఏ రంగంలోనైనా అంకిత భావంతో పని చేస్తే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని వారు సూచించారు. మంగళవారం శ్రీరాంపూర్ జడ్పీ హైస్కూల్లో వేసవి బడుల ఒక రోజు శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథ గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ మహేష్, మాట్లాడుతూ తాము నేర్చుకున్న విద్యను ఇతరులకు అందించడంలో అంతులేని అనుభూతి మిగులుతుందని, వారికి సమాజంలో గౌరవ భావం పెంపొందుతుందన్నారు. వాలంటీర్లుగా పని చేసిన వారికి గౌరవ వేతనం ఉంటుందని, జూన్ 10వ తేదీ తర్వాత జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేస్తారని వారు తెలిపారు. వేసవి పాఠశాలలు ఏర్పాటు చేసిన గ్రామాల్లోని పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని వేసవి బడులకు పంపించాలని, విజ్ఞానంతో పాటు వారి మానసిక వికాసానికి ఇది ఎంతో దోహదపడుతుందని మహేష్, రమేష్ లు కోరారు. అనంతరం జిల్లా రిసోర్స్ పర్సన్ సంధి సంపత్ రెడ్డి, టీంలీడర్ సమీద్ మాట్లాడుతూ వాలంటీర్లు గణితం, భాషాంశాలతో పాటు ఆటలు, కళల పట్ల పిల్లలు ఆకర్షితులు అయ్యే విధంగా వారిని ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ మహేష్, కాంప్లెక్స్ హెచ్ఎంలు నరెడ్ల సునీత, డి.సత్యలక్ష్మి, కోటేశ్వరరావు తదితరులున్నారు

# ధర్మపురి వార్త

## మృతుడి కుటుంబానికి రూ.57 వేలు ఆర్థిక సాయం

ధర్మపురి, ప్రభాతవార్త:



ఇటీవల దుబాయిలో ఓ మతోన్మాది చేతిలో హత్యకు గురైన స్వర్గం శ్రీనివాస్ కుటుంబానికి ధర్మపురి హిందూ ఐక్యవేదిక పక్షాన రూ. 57 వేలు సాయం అందించారు. ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన స్వర్గం శ్రీనివాస్ ఉపాధి కోసం దుబాయ్ వెళ్ళగా కొద్దిరోజుల క్రితం హత్యకు గురైన విషయం తెలిసిందే. శ్రీనివాస్ కుటుంబం పేదరికంతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న హిందూ ఐక్యవేదిక సభ్యులు రూ. 57 వేలను శ్రీనివాస్ తల్లి రాజవ్వ పేరుతో బ్యాంకులో ఫిక్స్డ్ డిపాయిడ్ చేయించి డిపాజిట్ బాండును ఆమెకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల్లో ఉన్నవారికి ఒకరికి ఒకరం సహకారం అందించుకోవాలని సూచించారు.

# వేసవి ఉచిత వాలీబాల్ శిక్షణ తరగతులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో 14 సంవత్సరాల లోపు బాల, బాలికలకు వేసవి సెలవులలో ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని సమ్మర్ క్యాంప్ కోచ్ తాండ్ర పవన్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గురిజాల బుచ్చిరెడ్డి లు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించటానికి గొల్లపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల మైదానం లో వాలీబాల్ క్రీడా ఉచిత శిక్షణ ఏర్పాటు చేయటం జరిగిందని ఇట్టి శిక్షణ తరగతులు మే 1 వ తేది నుండి 31 వరకు నెల రోజుల పాటు కొనసాగుతాయని 14 సంవత్సరాల లోపు బాల ,బాలికలు సద్వినియోగం చేసుకోవాలని. కోచ్ పవన్, వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి తెలిపారు.

# ఉగ్రదాడిలో మృతులకు కొవ్వత్తుల నివాళి

పెద్దపల్లి, ప్రభాతవార్త:




పహల్గాంలో ఉగ్రదాడిలో మరణించిన అమాయక్కులెన పర్యాటక మృతులకు సంతాపం తెలియజేస్తూ పెద్దపల్లిలో ఐటిఐ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టే లక్ష్మయ్య ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాయక పౌరులపై జరిగిన ఈ దాడులు బాధాకరమని, సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబాలకు ఈ కష్ట సమయంలో ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుంటి కుమార్, ప్రధాన కార్యదర్శి చింత పండు రాజమల్లు, ఆర్గనైజింగ్ కృష్ణారెడ్డి, గండు వెంకన్న, కోశాధికారి దీటి సతీష్, సలహాదారు కొమ్ము సుధాకర్, చింతపండు కొమురయ్య, చంద్రారెడ్డి, దశరథం, రామస్వామి, రాజయ్య, చంద్రయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదు

**పారదర్శకంగా భూభారతి చట్టం అమలు అవగాహన**

**గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తాం**

**కేంద్రాల్లో సజావుగా ధాన్యం కొనుగోళ్లు**

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

చిగురుమామిడి, ప్రభాత వార్త:





భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా అమలు చేస్తామని, రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదని, గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో మంగళవారం రోజున నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుకు మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భూమి ఒక గౌరవంగా భావించే రైతుకు ధరణి వచ్చిన తర్వాత మనశ్శాంతి లేకుండా పోయిందని అన్నారు. ధరణి తెచ్చిన భూవివాదాల కారణంగా రైతుల ఆవేదన, ఆక్రోశం తహసిల్దార్ ల పై దాడి చేసే వరకు వెళ్లిందని అన్నారు. ధరణి వ్యవస్థ వల్ల రైతు తన భూమిని తాను అమ్ముకునే పరిస్థితి లేదని అన్నారు. అధికారులను గత ప్రభుత్వం దొంగలుగా చిత్రీకరించి రాత్రికి రాత్రి వందల ఎకరాల భూములను వారి పేరు పైకి బదిలాయించుకున్నారని తెలిపారు. 30 సంవత్సరాల కింద ఉన్న భూములు విక్రయించి వెళ్లిపోయిన వారి పేర్లు ధరణిలో వచ్చాయని, దీనివల్ల అసలైన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని సంకల్పంతో, భవిష్యత్తులో ఎలాంటి భూ సమస్యలు ఉండ కూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం భూభారతి నూతన రెవిన్యూ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని తెలిపారు. జూన్ 2 నుండి ఈ చట్టం ద్వారా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ చట్టం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి భూమికి భూధార్ సంఖ్య కేటాయిస్తామని తెలిపారు. భూమికు సంబంధించిన రికార్డులన్నీ ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న రికార్డు చేయడం జరుగుతుందని వెల్లడించారు. చెప్పిన పని చేయలేదని సాకుతో విఆర్ఓ వ్యవస్థను రద్దు చేశారని, భూముల హక్కులను కాపాడేందుకు గ్రామీణ రెవిన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తామని తెలిపారు. భూభారతి చట్టాన్ని పారదర్శకంగా, పకడ్బందీగా అమలు చేస్తామని అన్నారు. తెలంగాణలో రైతులకు చెందిన ప్రతి భూ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ప్రభుత్వ ఆస్తులు ప్రభుత్వ అవసరాలకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఎవరైనా భూకబ్జాలకు పాల్పడి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, తిరిగి ఆ భూములను ప్రజా అవసరాలకు వినియోగిస్తామని వారు అన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, దఫదఫాలుగా పేదలందరికీ ఈ పథకం వర్తింపజేయాలని అధికారులకు సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గం లో తాగునీటి అవసరాలు పూర్తిగా పరిష్కరిస్తామని అన్నారు. సహకార పరపతి సంఘాలు సమర్థవంతంగా పనిచేస్తూ రైతు సమస్యలను పరిష్కరించాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా అధికారాల వికేంద్రీకరణ జరిగిందని, అధికారుల బాధ్యత జవాబుదారితనం పెరిగిందని వారు తెలిపారు. గ్రామ పరిపాలన అధికారాల వ్యవస్థ బలోపేతం కానుందని అన్నారు. సాదా బైనామాలతో సాగు చేసుకుంటున్న వారికి భూభారతిలో న్యాయం జరగనుందని తెలిపారు. ధరణిలో నియమనిబంధనలు లేకపోవడంతో అధికారులకు, ప్రజలకు మధ్య వాగ్వాదాలు చోటు చేసుకున్నాయని తెలిపారు. భూభారతి ద్వారా స్పష్టమైన నియమాలను ప్రభుత్వ రూపొందించిందని, భూవివాదాల పరిష్కారానికి ఈ చట్టంలో అన్ని వివరాలు పొందుపరిచారని తెలిపారు. అనువంశికంగా వచ్చే భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, విచారించి వివాదాలకు తావు లేకుండా వారసత్వం హక్కు కల్పిస్తారని తెలిపారు. రెండంచెల అప్పీలు వ్యవస్థ ఉండడం వల్ల రైతుకు న్యాయం జరగకపోతే ఉన్నతాధి కారులను ఆశ్రయించవచ్చని, కోర్టులకు వెళ్ళవలసిన అవసరం ఉండదని అన్నారు. ఆరు నెలల కింద ప్రభుత్వం తహసిల్దార్, ఆర్డీవోలకు అధికారాలు ఇవ్వడం ద్వారా జిల్లాలోని 9 వేలకు పైగా భూ సమస్యల దరఖాస్తులు పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, సహకార సంఘం చైర్మన్ జంగా వెంకటరమణ రెడ్డి, డీసీఒ రామానుజాచార్య, డీఏవో భాగ్యలక్ష్మి, తహసిల్దార్లు రమేష్, ఎంపీడీఓ మధుసూదన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల ఛేదనకు ప్రత్యేక సైబర్ శిక్షణ తరగతులు ఎంతో దోహదపడుతాయి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:





అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై ఇస్తున్న శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేలా ప్రణాళిక సైబర్ నిందుతులకు శిక్ష పడటంలో డిజిటల్ సాక్ష్యాధారాల సేకరణ కీలకం జిల్లా ఎస్పీ బి గీతే మహేష్ సైబర్ నేరాల ఛేదనకు సైబర్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు దోహద పడతాయని జిల్లా ఎస్పీ బి గీతే మహేష్ అన్నారు .రాష్ట్ర డీజీపీ శ్రీ.జితేందర్ ఆదేశాల మేరకు సైబర్ నేరాల పరిశోధనలో ఉపయోగించవలసిన అంశాలపై సైబర్ నిపుణులతో కరీంనగర్,సిరిసిల్ల, జగిత్యాల,సిద్దిపేట జిల్లాల సిబ్బంది,అధికారులకు సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ వారిచే రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ బి గీతే మహేష్ హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది నిత్య విద్యార్థిగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాజంలో జరిగే మోసాలపై అవగాహన పెంపొందించు కోవాలన్నారు.ప్రస్తుత సమాజంలో ప్రజలు ఎక్కువగా సైబర్ నేరాల బారిన పడుతున్న నేపథ్యంలో సిబ్బంది,అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటు సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలన్నారు.సైబర్ మోసాలకు ,సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ను దుర్వినియోగం చేస్తూ మోసాలకు పాల్పడే నేరగాళ్ళకు శిక్ష పడటంతో డిజిటల్ సాక్ష్యాధారాలు ప్రధాన పత్ర పోషిస్తాయన్నారు. సైబర్ నేరం జరిగినప్పుడు పిర్యాదు నమోదు నుండి డిజిటల్ ఆధారాలు సేకరణ, విశ్లేషణ మొదలగు అంశాలపై సైబర్ నిపుణులు ఇచ్చిన శిక్షణ సద్వినియోగం చేసుకొని సైబర్ నేరస్థులకి శిక్షలు పడేవిధంగా కృషి చేయాలన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేసే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయా పోలీస్ స్టేషన్లలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.భౌతిక పోలీసింగ్ తో పాటు డిజిటల్ పోలీసింగ్ పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనుమానాస్పద లింక్స్ పై క్లిక్ చేయవద్దని సూచించారు . వ్యక్తిగత సమాచారం (బ్యాంక్ డిటైల్స్, ఓటిపి, పాస్‌వర్డ్‌లు) ఎవరితోనూ షేర్ చేసుకోవద్దన్నారు .3.గుర్తు తెలియని ఫోన్ కాల్స్ లేదా మెసేజెస్ ద్వారా వచ్చిన డిమాండ్లను పట్టించుకోకండి. .బ్యాంకింగ్ సంబంధిత లావాదేవీలు మాత్రమే అధికారిక వెబ్‌సైట్లు, యాప్స్ ద్వారానే చేయాలన్నారు .సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు షేర్ చేయడంలో జాగ్రత్త వహించాలన్నారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో పిల్లల ఆన్లైన్ భద్రత పై తల్లిదండ్రులు దృష్టి సారించాలి,పిల్లల ప్రవర్తన పై నిత్యం తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు . ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, రాజ్ కుమార్, భీమా కృష్ణా నాయక్, అఖిలేష్ , పోలీస్ అధికారులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్**

**-రైతుల సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం**

**-జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

పెగడపల్లి, ప్రభాతవార్త:



రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ , ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలో రైతు వేదికలో మంగళవారం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం పని చేస్తుందని, ధరణి ద్వారా రైతులు ఎంతో ఇబ్బంది పడ్డారని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ధరణి బంగాళాఖాతంలో కలిపి భూభారత్ చట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చామని దాని ప్రకారం రైతులకు సమస్యలు లేకుండా భూభారతి చట్టం పనిచేస్తుందని పేర్కొన్నారు.భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ ఓ ఆర్ భూ భారతి చట్టం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని, పారదర్శకత, జవాబు దారీతనంతో పని చేసేలా ఈ చట్టాన్ని రూపొందించిందని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు,భూ హక్కుదారులకు ఉచిత న్యాయ స్థానం అందుబాటులో ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, తాసిల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ లు శ్రీనివాస్ ,జమున, నందగిరి సింగిల్ విండో చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, నాయకులు ఒరు గల శ్రీనివాస్, కడారి తిరుపతి, సంధి మల్లారెడ్డి, మండపల్లి అంజయ్య, ఇస్లావత్ రవి నాయక్, చెట్ల కిషన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం... రైతులకు చుట్టం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- భూభారతిపై నిజామాబాద్‌లో అవగాహన సదస్సు**

కోనరావు పేట, ప్రభాతవార్త.



భూభారతి చట్టం రైతులకు చుట్టమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి చట్టం 2025పై కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై మాట్లాడారు. ముందుగా ధరణి చట్టం... భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా యాజమాన్య హక్కులు ఉన్న కని వాటిని మనం పొందలేక పోయామని అన్నారు. గతంలో అసైన్మెంట్ కమిటీ ఉండేదని, ధరణి చట్టంతో దానిని తొలగించారని వివరించారు. ధరణి చట్టానికి సరైన తాత ముత్తాతలు కొన్న భూములను ధరణి వల్ల మళ్లీ పాత వాళ్లకే పట్ట ఉండటంతో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. పేద వారికి ఉపయోగ పడే ప్రతిపథకాన్ని అమలు చేసింది తమ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఎల్లయ్య, తహశీల్దార్ వరలక్ష్మి, రైతు సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఫిరోజ్ పాషా, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, మార్కెట్ డైరెక్టర్లు, నాయకులు చేపూరి గంగాధర్, నందు గౌడ్, గొట్టె రుక్మిణి తదితరులున్నారు.